RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :29 శనివారం 18 అక్టోబర్ 2025 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



## నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్

2లో



## పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

2లో

## రాష్ట్రంలో ఎప్పుడూ లేని విధంగా

# గన్ కల్చర్

పూర్తిగా తగ్గిపోయిన పెట్టుబడులు
రాష్ట్రానికి రావాలంటేనే భయపడుతున్న పరిశ్రమలు
మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్:,మనసాక్షి:** రేవంత్ రెడ్డి హయాంలో పెట్టుబడులు తగ్గడంతో పాటు, తెలంగాణకు గన్ కల్చర్ వచ్చిందని సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. నివేదికల ప్రకారం తమ హయాంలో కన్నా పెట్టుబడులు పూర్తిగా తగ్గిపోయాయని అన్నారు. బెదరింపులు, వసూళ్లే ఇందుకు కారణమని అన్నారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిపై కేబినెట్ మంత్రి కుటుంబ సభ్యులే ఆరోపణలు చేశారని గుర్తుచేశారు. మంత్రి కుటుంబ సభ్యుల ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే తుపాకీ పంపించారని, తమ్ముళ్ల కోసం ఫైల్స్ ఆపుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కేబినెట్ దండుపాళ్యం ముఠా మాదిరిగా తయారైందని ఎద్దేవా చేశారు. శు క్రవారం)తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. వ్యాపారవేత్తలకు తుపాకులు పెట్టే సంస్కృతిని రేవంత్ హయాంలో తీసుకొచ్చారని ఆక్షేపించారు. రేవంత్‌రెడ్డి హయాంలో మాత్రం అవినీతి వాటాల కోసం కొట్లాడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పారిశ్రామికవేత్తలు, సినిమా ఇండస్ట్రీ, కాంట్రాక్టర్లను కాంగ్రెస్ నేతలు బెదిరించి లొంగదీసుకుంటున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య అక్రమ సంబంధం ఉందని భావించాల్సి ఉంటుందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి సన్నిహితులే తుపాకీ పెట్టి బెదిరించే పరిస్థితులు వచ్చాయని విమర్శించారు. రాష్ట్రంలో ఇంత జరుగు తుంటే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుందని ప్రశ్నల వర్షం కురిపించారు. దీనిపై కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఎందుకు నోరు మెదపటం లేదు..? అని నిలదీశారు. మంత్రుల పంచాయితీలు పరిష్కరించడానికే కేబినెట్ సమావేశాలు పెడుతున్నారని సెటైర్లు గుప్పించారు మాజీ మంత్రి హరీశ్‌రావు.

కేబినెట్ భేటీలో మంత్రులు తిట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు.

## నర్సరీ నుంచి 4వ తరగతి వరకు

# కొత్త పాఠశాలలు

ప్రభుత్వ విద్యాసంస్థల అభివృద్ధికి దాతలు, కార్పొరేట్ల తోడ్పాటు తీసుకోవాలి విద్యాశాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మౌలిక వసతుల కల్పనలో ఇదే సరైన మార్గమని వెల్లడి
విదేశాల్లోని మెరుగైన విధానాలను అనుసరించాలని సూచన ఔటర్ పరిధిలో సౌకర్యాలు లేని స్కూళ్లన్నీ ప్రభుత్వ స్థలాల్లోకి మార్చాలని ఆదేశం



**హైదరాబాద్: ,మనసాక్షి:**నర్సరీ నుంచి 4వ తరగతి వరకు మరింత నాణ్యమైన విద్యను అందించేలా నూతన పాఠశాలలను ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. వాటిల్లో కార్పొరేట్ స్థాయిలో అన్ని వసతులు ఉండాలని, చిన్నారులకు పాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందించేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. తన నివాసంలో ఆయన శుక్రవారం రాత్రి విద్యాశాఖపై సమీక్షించారు. ఈ కొత్త పాఠశాలలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచించారు. సర్కారు బడుల్లో మెరుగైన వసతుల కల్పనకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. తొలిదశలో ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్‌పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్కూల్ తరహాలో తీర్చిదిద్దాలని సూచించారు. ఆట స్థలం, అవసరమైన తరగతి గదులతోపాటు మంచి వాతావరణం ఉండేలా చూడాలని, అందుకు విద్యాశాఖ పరిధిలోని స్థలాలను గుర్తించాలన్నారు. సరైన సౌకర్యాలు లేని బడులను దగ్గరలో ఉన్న ప్రభుత్వ స్థలాల్లోకి తరలించాలని ఆదేశించారు. సమావేశంలో సలహాదారులు కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పాఠశాల విద్యాశాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు ఉన్నత విద్యామండలి నివేదిక

రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా తాను బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తి కావడంతో ఆచార్య బాలకిష్టారెడ్డి మండలి వార్షిక ప్రగతి నివేదికను

శుక్రవారం సీఎంకు అందజేశారు. ప్రవేశాల కౌన్సెలింగ్‌లో సంస్కరణలు, డిగ్రీ సిలబస్ మార్పు తదితర అంశాలను ఆయన సీఎంకు వివరించారు. మండలి పనితీరుపై సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు.

## బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే

బిల్లును అడ్డుకోవడంవల్లనే బిసి బంద్

బంద్‌కు పూర్తి బాధ్యత బిజెపిదే

దమ్ముంటే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి

బిజెపిని డిమాండ చేసిన డిప్యూటి సిఎం భట్టి



2లో




2లో

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న

ఆశన్న సహా 208మంది మావోల లొంగుబాటు

భారీగా ఆయుధాలు అప్పగింత

వారి పునరావాసానికి ఏర్పాట్లు చేస్తామన్న ఛత్తీస్‌ఘడ్ సిఎం

మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళ్లు, 17 ఎస్ఎల్ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు.



2లో

## స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

ప్రభుత్వం, ఇసిని ప్రశ్నించిన హైకోర్టు

గడువు కోరడంతో విచారణ రెండు వారాలకు వాయిదా

అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది.



2లో

## భగ్గుమంటున్న బంగారం ధరలు

అందనంతగా రోజురోజుకూ పెరుగుదల

ఏకంగా 3వేలు పెరిగిన తులం బంగారం ధర



2లో

## ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

అయినా తనను పక్కన పెడుతున్న పార్టీ

మరోమారు అక్కసు వెళ్లగక్కిన రాజగోపాల్



2లో

## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

## ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా

# స్థానిక ఎన్నికలు ఎప్పుడో చెప్పండి

హైదరాబాద్: తెలంగాణ స్థానిక ఎన్నికల నిర్వహణపై కీలక పరిణామాలు చూటుచేసుకుంటున్నాయి. తాజాగా హైకోర్టులో మరో పిటిషన్ దాఖలైంది. స్థానిక ఎన్నికలపై రీనోటిఫికేషన్ ఇచ్చి ఎన్నికలు నిర్వహించాలని పిటిషన్ లో దాఖలు చేశారు. సుప్రీంకోర్టు ఈసీ నోటిఫికేషన్ ను సస్పెండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ న్యాయవాది సురేందర్ పిటిషన్ వేశారు. దీనిపై ఇవాళ అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. వాదనలు విన్న హైకోర్టు.. ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ను ప్రశ్నించింది. ఎన్నికలు నిర్వహణపై సమాధానం చెప్పేందుకు రెండు వారాల సమయం ఇవ్వాలని న్యాయస్థానాన్ని ప్రభుత్వం, ఈసీ కోరింది. దీంతో హైకోర్టు ఇందుకు అంగీకరించి రెండు వరాల సమయం ఇచ్చింది. అనంతరం విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. విచారణ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని ప్రభుత్వం, ఎన్నికల కమిషన్‌ను హైకోర్టు ప్రశ్నించింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచూ ప్రభుత్వం జారీచేసిన జీవోను హోకోర్టు కొట్టివేడంతో స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ సస్పెండ్ చేస్తూ స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఈ నెల 9 న ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటిఫికేషన్‌ను సస్పెండ్ చేయడానికి సవాలు చేస్తూ సురేందర్ అనే న్యాయవాది హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ జీవో ప్రకారమే ఎన్నికల సంఘం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది. అయితే హైకోర్టు ఆ జీవోపై స్టే విధించింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టకుండానే అత్యున్నత న్యాయస్థానం సైతం రాష్ట్ర ప్రభుత్వ పిటిషన్‌ను కొట్టివేయడంతో రిజర్వేషన్ల పంచాయితీ అగమ్యగోచరంగా మారింది. దీనితో స్థానిక ఎన్నికల పక్రియ తాత్కాలికంగా నిలిచిపోయింది. అటు ప్రభుత్వం నుంచి ఆర్డర్స్ రాకపోతే పార్టీ పరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు.. గురువారం సుప్రీంకోర్టు కూడా ఎన్నికలకు వెళ్లమని చెప్పింది కదా అంటూ వ్యాఖ్యానించింది. ఎన్నికలు పెట్టుకోవచ్చని ఓరల్‌గా మాత్రమే చెప్పిందని.. ఆర్డర్‌లో ఎక్కడా చెప్పలేదని ఎలక్షన్ కమిషన్ తరఫు న్యాయవాది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా లేఖ రాశామని కోర్టుకు తెలిపారు. బీసీ రిజర్వేషన్లలను 42 శాతానికి పెంచుతూ ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చాం కాబట్టే దాన్ని సస్పెండ్ చేశాం. మళ్లీ రిజర్వేషన్లను గూర్చి ప్రభుత్వంతో చర్చించాకే రీ నోటిఫికేషన్ ఉంటుందని పేర్కొన్నారు. రెండు వారాల సమయం కావాలని రాష్ట్ర ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రభుత్వం కోర్టును కోరడంతో తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా వేసింది.

## రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం

**ఆక్రమణ చెరనుంచి రక్షించిన హైడ్రా**



హైదరాబాద్: హైడ్రా మరో భూమికి విముక్తి కలిగించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది. రూ.110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది. ప్రజావసరాలకు ఈ భూమిని వినియోగించాలని గతంలో ప్రభుత్వం భావించింది. మరోవైపు అశోక్ సింగ్ అనే వ్యక్తి దీన్ని తన భూమిగా చెబుతున్నాడు. ఈక్రమంలో సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ భూమిలో ఇప్పటికే రెండు సార్లు రెవెన్యూ అధికారులు ఆక్రమణలను తొలగించారు. అయినా అశోక్ సింగ్ స్థలాన్ని ఖాళీ చేయడంలేదు. మరోవైపు ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడ్డాడు. అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, శాహినాయత్‌గంజ్ పోలీసు స్టేషన్లలో 8కి పైగా కేసులు నమోదయ్యాయి. ఈ క ÷-రమంలో హైడ్రా అక్కడ కూల్చివేతలు చేపట్టి, భూమిని స్వాధీనం చేసుకుంది.

## లొంగిపోయిన మావో అగ్రనేత ఆశన్న




రాయపూర్:మావోయిస్టు అగ్రనేత, పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న అలియాస్ రూపేష్ పోలీసుల ముందు లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో ఆశన్న సహా 208 మంది మావోయిస్టులు ఉన్నారు. మావోయిస్టు చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటు. వారిలో 110 మంది మహిళలు, 98 మంది పురుషులు ఉన్నారు. 153 ఆయుధాలు అప్పగించగా.. వీటిల్లో 19 ఏకే-47 రైఫిళు ,, 17 ఎస్‌ఎల్‌ఆర్ రైఫిళ్లు, 23 ఇన్సాస్‌లు, 1 ఇన్సాస్ ఎల్‌ఎంజీ, 303 రైఫిళ్లు, 11 బీజీఎల్, నాలుగు కార్బైన్‌లు, 41 బోర్ షాట్‌గన్‌లు, పిస్తోళ్లు ఉన్నాయి. ఈ లొంగుబాటుపై ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ మాట్లాడారు. ఇది ఛత్తీస్‌గఢ్‌కే కాదు దేశం మొత్తానికి చరిత్రాత్మకమైన రోజు. హింసను వీడి జన జీవన స్రవంతిలో కలిసిపోవాలని మేం వారిని కోరుతూ వచ్చాం. ఇప్పుడు వారికి నైపుణ్యాలు కల్పించి, పునరావాసానికి ఏర్పాటు చేస్తాం అని వెల్లడించారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి జనజీవన స్రవంతిలో కలిసిన గంటల వ్యవధిలోనే ఆశన్న లొంగుబాటు ప్రకటన వచ్చింది. ఇద్దరు అగ్రనేతలు పోరాటాన్ని వీడటంతో మావోయిస్టు పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. నాలుగు
దశాబ్దాల క్రితం పీపుల్స్‌వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేశారు. అనంతరం అప్పటి హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్‌లో సెకండరీ విద్యనభ్యసించారు. కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ రాడికల్ స్టూడెంట్ యూనియన్(ఆర్ఎస్‌యూ)కు నాయకత్వం వహిస్తూ ఆ తర్వాత పరిణామాల నేపథ్యంలో 25 ఏళ్ల వయసులోనే అజ్ఞాతంలోకి వెళ్లారు. ప్రస్తుతం వాసుదేవరావు వయసు 60 ఏళ్లు పైబడి ఉంటుందని ఇంటెలిజెన్స్ వర్గాలు భావిస్తున్నాయి. కీలక దాడులకు ఆశన్న వ్యూహకర్త. దండకారణ్య సబ్‌జోనల్ బ్యూరో కార్యదర్శిగా రూపేశ్ పేరుతో వ్యవహరించిన ఆశన్న.. ఏపీ సీఎం చంద్రబాబు, మాజీ సీఎం నేదురుమల్లి జనార్దనరెడ్డిలపై బాంబులు పేల్చి హత్యాయత్నం, 1999లో ఐపీఎస్ అధికారి ఉమేశ్‌చంద్ర హత్య, 2000లో నాటి హోంమంత్రి మాధవరెడ్డి హత్య లాంటి ఘటనలకు నేతృత్వం వహించినట్లు చెబుతారు.

## గ్రీన్ కార్డ్ లాటరీలోనూ భారత్‌పై ఆంక్షలు

వాషింగ్టన్: ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చినప్పటినుంచి అమెరికా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో భారతీయులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలో పాల్గొనేందుకు భారతీయులకు 2028 వరకు అవకాశం లభించదని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమంలో గత ఐదేళ్లలో అమెరికాకు తక్కువ వలసలు ఉన్న దేశాల దరఖాస్తుదారులను ఎంచుకుంటున్నట్లు తెలిపాయి. ఏటా 50 వేల మంది లోపు అమెరికాకు వలసవచ్చే దేశాలకే అవకాశం ఇస్తున్నట్లు సమాచారం. అమెరికాలో అన్ని దేశాలకు చెందిన వలసదారులకు అవకాశం ఇవ్వాలనే లక్ష్యంతో ఇలాంటి చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. వీసా లాటరీలో పాల్గొనడానికి అనుమతి ఉన్న దేశాలకు తాజా వీసా కేటాయింపులను ప్రకటించారు. గత కొన్నేళ్లుగా భారత్ నుంచి అమెరికాకు అధికంగా వలసలు ఉండడంతో భారతీయులకు ఈ వీసా కార్యక్రమానికి కావాల్సిన అర్హత పరిమితి మించిపోయిందని.. అందువల్లే ఈ లాటరీలో పాల్గొనడానికి వారికి అవకాశం ఇవ్వట్లేదని సంబంధిత అధికారులు పేర్కొన్నారు. యూరోపియన్ (75,610) వలసదారుల సంఖ్య కంటే ఎక్కువ. 2023లో 78,070 మంది భారతీయులు అమెరికాకు వలస వచ్చారు. ఈ రికార్డుల ఆధారంగా 2028 వరకు భారతీయులను యూఎస్ డైవర్సిటీ వీసా లాటరీలకు అనర్హులుగా నిర్ణయించినట్లు తెలిపింది. ఇప్పటికే ఇమిగ్రేషన్ విధానంలో అమెరికా తీసుకుంటున్న కఠిన చర్యలతో సమస్యలు ఎదుర్కొంటున్న భారతీయులకు ఇది మరో ఎదురుదెబ్బగా మారింది. ఈ లాటరీకి 2026 వరకు అర్హత సాధించని ఇతర దేశాల్లో చైనా, దక్షిణ కొరియా, కెనడా, పాకిస్థాన్ ఉన్నాయి.

# బిసి బిల్లును అడ్డుకున్న పాపం బిజెపిదే



ఖమ్మం: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల ప్రకారం స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు దేశంలో ఎక్కడా లేని విధంగా చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. శు క్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తొలిసారిగా సైంటిఫిక్‌గా తెలంగాణలో కులగణన నిర్వహించామని.. సర్వే ద్వారా వచ్చిన సమాచారంతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని చూసినట్లు తెలిపారు. చట్ట సభల్లో ఏకగ్రీవాగంగా ప్రవేశ పెట్టామని.. గవర్నర్, రాష్ట్రపతికి పంపించినట్లు తెలిపారు. అయితే తాము పాస్ చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం ఆమోదించకుండా అడ్డుకట్ట వేసి రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లకు అడ్డుపడుతోందని ఆరోపించారు. ఇది బీజేపీ ప్రభుత్వం నిరంకుశ పాలనకు నిదర్శనమని భట్టి మండిపడ్డారు. ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లపై ధర్నా చేశామని.. బీజేపీ పార్టీ తప్ప అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లు పాస్ చేయడమే కాకుండా న్యాయస్థానాలకు కూడా వెళ్తోందన్నారు. ఓబీసీపై సుప్రీం కోర్టులో ప్రముఖ న్యాయవాదులు పోరాడుతున్నారని తెలిపారు. కేవలం రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లును కేంద్రం పార్లమెంట్‌లో పెట్టక పోవడం వల్లే... ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్ కష్టమని సుప్రీం కోర్టు చెప్పే పరిస్థితి వచ్చిందన్నారు. బీజేపీ పార్టీ వల్లనే బీసీ రిజర్వేషన్ల అంశం ఇంకా పెండింగ్‌లో ఉందన్నారు. దీని వల్ల రాష్ట్రంలో ఓబీసీ సంఘాలన్నీ కూడా రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చాయన్నారు. రేపు జరిగే ఓబీసీ బంద్‌కు ప్రధాన కారణం బీజేపీ అని అన్నారు. ఓబీసీల బంద్‌లో అన్ని పార్టీల సంఘాలు ఆమోదం తెలిపాయని డిప్యూటీ సీఎం వెల్లడించారు. ఓబీసీ బిల్లుపై ఎందుకు మొండి వైఖరి చూపిస్తున్నారని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిసంజయ్‌లను ప్రశ్నించారు. ప్రధానితో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి ఓబీసీ బిల్లును ఎందుకు పాస్ చేయించడం లేదని నిలదీశారు. బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఒక్క బీసీలే కాదు అన్ని వర్గాల ప్రజలు కూడా.. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. బీజేపీ చేస్తున్న ఆగడాలను అందరూ గమనిస్తున్నారని.. కమలం పార్టీ విధానాలకు వ్యతిరేకంగా ఈ బంద్ జరుగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును తెలంగాణ అసెంబ్లీలో ఆమోదించి పంపినా కేంద్ర ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ప్రధానిని కలిసేందుకు సీఎం రేవంత్ లేఖ రాసినా ఆయన సమయమివ్వలేదని చెప్పారు. ఈ అంశంలో రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు చొరవ తీసుకుని అఖిలపక్షాన్ని దిల్లీకి తీసుకెళ్లాలని భట్టి విక్రమార్క కోరారు. ప్రధాని సమయం ఇస్తే.. అఖిలపక్షంతో కలిసి వచ్చేందుకు సీఎం రేవంత్ సిద్ధమని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టిన విషయాన్ని భట్టి విక్రమార్క గుర్తుచేశారు. బీసీ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదించేందుకు భాజపా ఎందుకు అడ్డుపడుతోందని ఆయన ప్రశ్నించారు.
బీసీ రిజర్వేషన్ల అంశంపై బీసీ సంఘాలు చేపట్టిన తెలంగాణ బంద్ భాజపా వైఖరికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. దీనికి కాంగ్రెస్ శ్రేణులతో పాటు అందరూ మద్దతు తెలపాలని కోరారు. ఇకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు డిప్యూటీ సీఎం. సింగరేణి కార్మికులకు దీపావళికి 400 కోట్ల రూపాయల బోనస్ చెల్లిస్తున్నామని ప్రకటించారు. సింగరేణి ఖమ్మం జిల్లా నుండే మొదలైందని.. ఇక్కడ మొదలై రాష్ట్రం అంతటా వ్యాపించిందన్నారు.

# నేడు బీసీ ఐకాస రాష్ట్ర బంద్

హైదరాబాద్: బీసీలకు రిజర్వేషన్లలో న్యాయమైన వాటా కోసం శనివారం రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీ ఐకాస పిలుపునిచ్చింది. అత్యవసర సేవలు మినహా మిగతా రంగాలన్నీ బంద్ పాటించాలని సూచించింది. ఈ బంద్‌కు రాష్ట్రంలోని కాంగ్రెస్, భాజపా, భారత రాష్ట్ర సమితి, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, మావోయిస్టు పార్టీలతోపాటు ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ఆదివాసీ, గిరిజన, మైనార్టీ, విద్యార్థి, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించగా.. మేధావులు సంఘీభావం తెలిపారు. ఆర్టీసీ బస్సులు బయటకు రానీయకుండా నిలువరించడం, డిపోల ముందు ధర్నాలు, జాతీయ రహదారుల దిగ్బంధం, టోల్‌ప్లాజాల వద్ద నిరసనలు చేపట్టనున్నట్లు ఐకాస తెలిపింది. దుకాణాలు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాలవారంతా బంద్‌లో పాల్గొని మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేసింది. రాష్ట్ర ప్రజలు ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని కోరింది. బీసీల ఆకాంక్ష దిల్లీకి వినిపించేలా బంద్ నిర్వహిస్తామని ఐకాస ప్రతినిధులు వెల్లడించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు మూసివేయాలని కోరారు. అయితే, ఈ బంద్ నుంచి అంబులెన్సులు, ఆసుపత్రులు, ఇతర అత్యవసర సర్వీసులకు మినహాయింపు ఉంటుందని చెప్పారు. బంద్‌ను విజయవంతం చేయాలని.. బీసీ మేధావులు, విద్యార్థులు, యువత, ఉద్యోగులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు ఎక్కడికక్కడ నిరసన తెలపాలని ఐకాస వర్కింగ్ ఛైర్మన్ జాజుల శ్రీనివాస్‌గౌడ్ కోరారు. కొన్ని విద్యాసంస్థలు బంద్ నేపథ్యంలో ముందస్తుగా సెలవు ప్రకటించాయి.

# పత్తిని కేంద్రమే కొనుగోలు చేస్తుంది

హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం పత్తిని పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. క్వింటాల్ పత్తి రూ.8,110 ధరకు సీసీఐ ద్వారా కొనుగోలు చేస్తుందన్నారు. తెలంగాణలో పత్తి సాగు ఉత్పత్తి పెరుగుతోందని.. పత్తి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ ముందు ఉందన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణలో వరితో పాటు అత్యధికంగా సాగవుతున్న పంట పత్తి అని.. రాష్ట్రంలో 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు అవుతోందని తెలిపారు. 22 లక్షలకు పైగా రైతులు పత్తిని పండిస్తున్నారన్నారు. గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేస్తుందని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తోందన్నారు. పత్తి రైతులు దళారుల చేతిలో పడి మోస పోవద్దని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చివరి క్వింటాల్ వరకు కొనుగోలు చేస్తుందని ప్రకటించారు. కొనుగోలు కేంద్రాలను మరో 12పెంచామని.. మొత్తం 122 కొనుగోలు కేంద్రాలు పని చేస్తున్నాయని తెలిపారు కేంద్రమంత్రి. పత్తి సాగు ఉత్పత్తిలో సంస్కరణలు తీసుకువస్తున్నామన్నారు. తొమ్మిది ప్రాంతీయ భాషల్లో పత్తి సాగుకు సంబంధించి కిసాన్ యాప్‌ను తీసుకొచ్చామని.. యాప్‌లో రైతులు నమోదు చేసుకుంటే.. స్లాట్ ద్వారా పత్తిని కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని అన్నారు. పత్తి శుద్ధి, రవాణా కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ వల్ల పంట దిగుబడి డబుల్ అవుతుందని తెలిపారు. మహారాష్ట్ర అకోలా ప్రాంత ప్రజలు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేస్తున్నారని.. హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్‌పై అవగాహన కోసం అవసరమైతే రైతులను మహారాష్ట్రకు తీసుకెళ్తామని చెప్పారు. వచ్చే ఏడాది నుంచి మన రైతులు హై డెన్సిటీ ఎ÷-లాంటేషన్ చేసేలా పని చేస్తామన్నారు. కిసాన్ యాప్ దీపావళి నుంచి అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పదేళ్లలో కనీస మద్దతు ధర వంద శాతం పెరిగిందన్నారు. నకిలీ విత్తనాల విషయంలో ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తున్నాయని.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై పీడీ యాక్ట్ పెట్టీ జైలుకు పంపుతున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ముసుగు తొలగుతోంది.!

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. త్వరలోనే అంటే డిసెబర్‌లో రెండేళ్ల వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని నిర్ణయించింది. ఈ క్రమంలో పార్టీలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. ప్రభుత్వంలో,పార్టీలో ఎవరికి వారే యమునాతీరే అన్నచందంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ అసలురంగు మెల్లగా బయలకు వస్తోంది. అధికారంలో ఉంటే అవినీతి అన్నది దానిచుట్టూ పెనవేసు కుంటుంది. మంత్రుల అవినీతిపై ఊరూవాడా గుసగుసలు ఎక్కువయ్యాయి. బిఆర్ఎస్ అవినీతి గురించి తిట్టిపోస్తున్నా... రెండేళ్ల కాలంలో ఒక్కటీ రుజువు చేయలేదు. ఒక్కరిపైనా చర్య తీసుకోలేదు. ప్రచారం కోసం మాత్రం అవినీతిని వాడుకుంటున్నారు. ఇకపోతే సిఎం రేవంత్ రెడ్డి కూడా తనమానాన తన పనులు చేసుకుంటూ పోతున్నట్లుగా ఉంది. ఇటీవల మంత్రుల మధ్య కులపంచాయితీ మొదలయ్యింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ కుమార్ మధ్య పంచాయితీ సద్దుమణిగిందని అనిపించారు. అడ్లూరి, వివేక మధ్యన కూడా గొడవలు ఉన్నాయి. మంత్రుల్లో ఒకరంటే ఒకరికి గిట్టడం లేదు. ఇకపోతే బిసిలకు 42శాతం రిజర్వేషన్ల అమలు విషయంలో అట్టర్ ఫ్లాప్ అయ్యారు. అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తరవాత జివో ఇవ్వడం, హైకోర్టు, సుప్రీం కోర్టుల్లో కేసుల వేయడం ద్వారా కాంగ్రెస్ అపరిపక్వ విధానాలు తేటతెల్లం అయ్యాయి. ఓ రకంగా పార్టీ పరంగా రిజర్వేషన్లు ఇస్తూ ముందుకు సాగివుంటే ఇంత పంచాయితీ వచ్చేది కాదు. ఈ విషయంలో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారు. దీనిపై ఎంతధనం వెచ్చించారో ప్రజలకు చెప్పాలి. హైకోర్టు, సుప్రీంకోర్టు, లాయర్లు, మంత్రుల ఢిల్లీ పర్యటనల ఖర్చులు తెలియచేసి నిజాయితీ చూపాలి. ఇకపోతే ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అనర్హులకు కేటాయించారంటూ పలు జిల్లాల్లో ప్రజలు రోడ్డెక్కి నిలదీస్తున్నారు. కిలో రూపాయికి సన్న బియ్యం దాదాపు అందరికీ ముడుతున్నాయి. అందువల్ల పంచాయితీ రావడం లేదు. దుబారాను ఎలాగూ పట్టించుకోరన్నది తేలింది. ఇకపోతే మంత్రులపై వస్తున్న అవినీతిపైనా చర్చించాలి. కానీ చెప్పడం లేదు. ఇచ్చిన హామీలంటూ అనేకం అమలు చేయలేదు. కనీసం గ్రామస్థాయిలో ఉన్న సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలన్న బాధ్యతను కూడా ప్రభుత్వం ప్రదర్శించడం లేదు.

# ఆస్తులు అమ్ముకుని కాంగ్రెస్‌ను కాపాడా

నల్లగొండ:మంత్రి పదవి దక్కకపోవడంతో తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంతపార్టీపై మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను కాపాడేందుకు తన ఆస్తులు అమ్ముకున్నానని, కానీ పార్టీ తనను మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నుంచి వచ్చిన నలుగురికి మంత్రి పదవులు ఇచ్చారని, తనతోపాటు బీజేపీ నుంచి వచ్చిన వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి, అతని కుమారుడికి ఎంపీ టికెట్ ఇచ్చారన్నారు. తనను మాత్రం పక్కన పెట్టారని మండిపడ్డారు. పార్టీ కోసం ఆస్తులు అమ్ముకుని కష్టపడిన నన్ను కాంగ్రెస్ మోసం
చేసిందన్నారు. మంత్రి పదవి ఇస్తామని మాటిచ్చి తప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు మంత్రి పదవి రాకుండా కొందరు నాయకులు అడ్డుకుంటున్నారని చెప్పారు. ఎక్సైజ్ నిబంధనలకు తోడు నియోజకవర్గ ఎమ్మెల్యే సొంత నిబంధనలు ఖరారు చేయడం మునుగోడు నియోజకవర్గంలో సంచలనంగా మారిన విషయం తెలిసిందే. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిబంధనల పేరుతో జారీ చేసిన అంశాలపై సర్వత్రా చర్చనీయాంశమయ్యాయి. దీనిపై ఆయన స్పందిస్తూ కేవలం ప్రజలకు మేలు చేసేందుకే అని అన్నారు. నియోజకవర్గంలోని మునుగోడు, చండూరు, గట్టుప్పల్, నాంపల్లి, మర్రిగూడ, నాంపల్లి, చౌటుప్పల్, సంస్థన్ నారాయణపురం మండలాలలో వైన్ షాప్స్ టెండర్స్ వేసే ఆశావహులు టెండర్లు వేయాలంటే షరతులు పాటించాలని హుకుం జారీ చేశారు. షరతులు పాటించని వారు టెండర్స్ వేయవద్దని,వైన్ షాప్స్ నిర్వాహకులు ప్రతి రోజు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మాత్రమే మద్యం అమ్మాలని సూచించారు . మండలానికి చెందిన స్థానికులు మాత్రమే టెండర్లు వేయాలని, ఇతర మండలానికి చెందిన వ్యక్తులు టెండర్లు వేయవద్దని స్పష్టం చేశారు. వైన్ షాప్‌లు ఊరి బయట మాత్రమే పెట్టాలని,వైన్ షాప్ కు అనుబంధంగా పర్మిట్ రూమ్ ఉండవద్దన్నారు. ముఖ్యంగా బెల్ట్ షాపులకు మద్యం అమ్మవద్దని , లాటరీ విధానంలో వైన్స్ షాప్ లు దక్కించుకున్న ఓనర్స్ సిండికేట్ కాకూడదని పేర్కొన్నారు.ఈ రూల్స్ రాష్ట్ర ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీతో సంబంధం లేదని, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడం, బెల్టు షాప్‌ల నిర్మూలన, మహిళల సాధికారతే తన ఉద్దేశమని పేర్కొన్నారు.

## భగ్గుమంటున్న బంగారం ధరలు



హైదరాబాద్: బంగారం భగభగమండుతోంది. సామాన్యులను ఊరిస్తున్న పుత్తడి సంపన్నులనూ సవాల్ చేస్తున్నది. కనీవినీ ఎరుగని రీతిలో రికార్డుల్ని బద్దలుకొడుతున్న పసిడి ధరలు.. రాకెట్ వేగంతో పైపైకి పరుగులు పెడుతున్నాయి. ఏకంగా రూ.1.40 లక్షల వైపుకు దూసుకెళ్తోంది. ధనత్రయోదశి కి ఒక్కరోజు ముందు బంగారం ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఒక్కరోజే ఏకంగా రూ.3 వేలకుపైనే పెరిగింది. ఫలితంగా తులం బంగారం రూ.1.35 లక్షలు దాటి సరికొత్త రికార్డు సృష్టించింది. మార్కెట్ వర్గాల ప్రకారం.. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో శుక్రవారం ఉదయం 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,35,250గా నమోదైంది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,21,725కి చేరుకుంది. ఇక కిలో వెండి ధర రూ.1,81,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్లో అతివిలువైన లోహాల ధరలు రాకెట్ వేగంతో దూసుకుపోతుండటం వల్లనే దేశీయంగా బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుతున్నాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ పడిపోతుండటం, అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ ఎత్తివేతపై అనిశ్చితి, రాజకీయ ఉద్రిక్త పరిస్థితులు,
ఫెడరల్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించనుండటం, చైనా-అమెరికా మధ్య టారిఫ్‌లు కూడా ధరలు దూసుకుపోవడానికి ప్రధాన కారణాలుగా పేర్కొంటున్నాయి. మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం కూడా ఓ కారణంగా చెబుతున్నారు.
అంతేకాదు, ధనత్రయోదశి. ఈ రోజున బంగారం, వెండి కొనుగోళ్లు శు భప్రదమని దేశంలోని మెజారిటీ ప్రజల విశ్వాసం. బంగారం కొనుగోలు చేస్తే సంపద, అదృష్టాన్ని తెస్తుందని నమ్ముతారు.

# కిసాన్ కాపాస్ యాప్‌తో పత్తి రైతులకు మేలు

## జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్

**దేవరకొండ, అక్టోబర్ 17,మన సాక్షి:**



పత్తి రైతులు దళారుల దోపిడీకి గురి కాకుండా తమ పంటకు కనీస మద్దతు ధర ( యం ఎస్ పి ) పొందేందుకు వీలుగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'కిసాన్ కాపాస్ యాప్'ను జిల్లాలోని ప్రతి పత్తి రైతు తప్పక సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి (డి ఏ ఓ) శ్రవణ్ కుమార్ కోరారు. ఈ యాప్ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత మరియు వేగం పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం దేవరకొండ వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే ప్రారంభమైనందున రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని సూచించారు. కనీస మద్దతు ధరను పొందేందుకు ఈ డిజిటల్ విధానాన్ని తప్పక అనుసరించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. పత్తి పంట సాగు చేసే రైతులందరూ విధిగా 'కిసాన్ కాపాస్ యాప్'లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని డి ఏ ఓ శ్రవణ్ కుమార్ ఆదేశించారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత స్లాట్ బుకింగ్ చేసుకున్న తర్వాతే పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని ఆయన స్పష్టం చేశారు. ఈ నిబంధనను పాటించడం ద్వారా కొనుగోలు కేంద్రాల వద్ద రద్దీని తగ్గించవచ్చని రైతులకు వేగంగా మద్దతు ధరను అందించవచ్చని తెలిపారు. సహాయం కోసం ఏఈఓ ఆర్ఎస్‌కెలను సంప్రదించండి అన్నారు. రిజిస్ట్రేషన్ లేదా స్లాట్ బుకింగ్‌లో ఏవైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారిని (ఏఈఓ) లేదా రైతు సేవా కేంద్రాన్ని (ఆర్ ఎస్ కె) సంప్రదించాలని అధికారి శ్రవణ్ కుమార్ రైతులకు సూచించారు. రైతుల సౌలభ్యం కోసం వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. పత్తి కొనుగోలులో డిజిటల్ పద్ధతిని అమలు చేసి ప్రతి రైతుకు యం ఎస్ పి అందేలా చూడటం ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు సిపిఆర్ పై అవగాహన



**వేములపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

మండలంలోని రావులపెంట గ్రామంలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్లో శుక్రవారం పాములపాడు హెల్త్ సెంటర్ నుండి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంజయ్ కుమార్ నేతృత్వంలో పాఠశాలలో విద్యార్థులకు సిపిఆర్ పట్ల అవగాహన కల్పించడం జరిగింది. ఎవరికైనా గుండె ఆగినట్లు, శ్వాస ఆడకపోయినా, స్పర్శ లేనట్లుగా నిస్సహాయ స్థితిలో ఉన్నట్లయితే అందుబాటులో ఉన్న ఎవరైనా తక్షణమే స్పందించి సిపిఆర్ చేయడం ద్వారా 50 శాతం బ్రతకడానికి అవకాశం ఉన్నట్లుగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూక్య లక్ష్మణ్ నాయక్ ,ఉపాధ్యాయ బృందం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల జీవితాల్లో వెలుగులు



**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 17, మన సాక్షి:**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలతో పేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం కాసరబాద గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసి మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. బిఆర్ఎస్ పాలనలో నాయకులకు లబ్ధి చేకూరింది తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బలహీనవర్గాల ప్రజల కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంకరమద్ది వెంకటరెడ్డి అధ్యక్షులు పోలగాని సైదులు, పోలగాని సైదులు, గ్రామ కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘాల పోస్టర్ విడుదల



**కేతేపల్లి,అక్టోబర్ 17,మనసాక్షి:**

కేతేపల్లి మండల కేంద్రంలో బీసీ సంఘాల పిలుపు మేరకు ఈ నెల 18న బందు సందర్భంగా బీసీ సంఘాల పోస్టర్ని శుక్రవారం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నకరికల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బయ్య ముత్తయ్య, కేతేపల్లి మాజీ జెడ్పిటిసి జటంగి లక్ష్మమ్మ, బీసీ సంఘం నాయకులు జటంగి వెంకట నరసయ్య, కోట పుల్లయ్య, ఎన్. మంగమ్మ, బి.ఎర్రయ్య, ఏ. వెంకట్, ఎన్. కిరణ్, రామలింగయ్య, జటంగి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## సీజేఐ గవాయ్ పై దాడిని ఖండించాలి

**వేములపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్‌పై జరిగిన దాడి ప్రయత్నాన్ని వేములపల్లి మండలం కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం నాడు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు పుట్టల సందీప్ మాదిగ తాసిల్దారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు ఈ ఘటనపై మాట్లాడుతూ.. మతోన్మాద అడ్వకేట్ రాకేష్ కిషోర్ షూ విసిరి దాడికి యత్నించడం హేయమైన చర్య అని మండిపడ్డారు. ఈ సంఘటన భారత న్యాయ వ్యవస్థ చరిత్రలోనే ఒక చీకటి రోజుగా మిగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. తక్షణమే నిందితుడైన మతోన్మాద లాయర్‌ను అరెస్ట్ చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా ఉండాలంటే కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక వర్గాలు ఉన్నత స్థాయికి చేరుకున్నప్పటికీ, ఇలాంటి దాడులు జరగడం విచారకరమని, అందుకే అంబేద్కర్ సూచించిన విధంగా ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా మారాలని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఇరుగు యుల్లయ్య, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వలపు దాసు నాగయ్య, పెదమం ప్రసాద్ , పగడాల నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై విద్యార్థులకు అవగాహన

**అర్వపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



మారుతున్న ఆరోగ్య పరిస్థితులలో చాలామంది గుండెపోటు బారిన పడుతున్నారని వారికి సిపిఆర్ వలన ప్రాణ బిక్ష కలిగించవచ్చని మండల వైద్య అధికారి భూక్య నగేష్ నాయక్, మరియు ఆరోగ్య సామాజిక అధికారి బిచ్చు నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థులకు సిపిఆర్, గుండె ఊపిరితిత్తుల పునర్జీవనం కార్యక్రమాన్ని తెలియజేశారు. మనసులో మాట్లాడుతూనే హఠాత్తుగా కింద పడిపోతే వారికి గుండెపోటు వచ్చినట్లు తెలుసుకోవాలని అన్నారు. రెండు చేతుల ద్వారా బుధవారం పై ఒత్తిడి చేయడం ద్వారా గుండెను ఊపిరితిత్తులను తిరిగి పని చేసే విధానాన్ని సిపిఆర్ అంటారని అన్నారు. ఈ ఆరోగ్యకరమైన వైద్య సదుపాయాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు సమాజంలో ప్రతి ఒక్కరికి కూడా అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ అధికారి నాగమణి, హెల్త్ సూపర్వైజర్ లలిత శేఖర్ గుప్తా సరస్వతి జ్యోతి ఆశ కార్యకర్తలు స్వరూప, అరుణ, సిబ్బంది పాల్గొన్నారు

## గవాయి పై దాడి చేసిన వారిని శిక్షించాలి

**నడిగూడెం అక్టోబర్ 17,మన సాక్షి:**



సుప్రీంకోర్టు సిజెఐ గవాయి పై దాడి చేసిన వారిని శిక్షించాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మొలుగూరి సైదులు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహాసిల్దార్ కార్యాలయం ముందు మండల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం డిప్యూటీ తహాసిల్దార్ ఇందిరా ప్రియదర్శినికి వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్, నాయకులు గంటేపంగు సుదీప్,పాతకోట్ల అశోక్, అవినాష్, రిత్విక్,తరుణ్,చరణ్, ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిందితుడికి రిమాండ్

**కేతేపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

మైనర్ బాలికను వేధించిన నిందితుని జుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపడం జరుగుతుందని ఎస్ఐ యు.సతీష్ శుక్రవారం తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కేతేపల్లి మండల పరిధిలోని ఒక గ్రామంలో ఒంటరిగా ఇంట్లో ఉన్న మైనర్ బాలికను ప్రేమ పేరుతో తన ప్రేమను ఒప్పుకోవాలని డిమాండ్ చేస్తూ పోలేదు అని ఆ బాలికపై నిందితుడు చాకుతో దాడికి పాల్పడినాడు అని తమకు ఫిర్యాదు చేయగా అట్టి నిందితుడు కొరివి మధు ను కేతపల్లిలో అదుపు లోకి తీసుకొని నిందితుడిని జుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించడం జరిగిందని ఆయన తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

### కొప్పుల వేణారెడ్డి

**సూర్యాపేట రూరల్,అక్టోబర్ 15, మన సాక్షి:**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గాంధీనగర్, యర్కారం, రామచంద్రాపురం, పిల్లలమర్రి గ్రామాలలో పిఏసీఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలన్నారు. కాంటాలు సీరియల్ పద్ధతిలో వేయాలని, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులు 17 శాతం తేమ మించకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి ప్రభుత్వ మద్ధతు పొందాలన్నారు. కార్యక్రమంలో సీఈఓ శ్యామ్ సుందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి నాయకులు అంజద్ అలీ, చింతమళ్ళ రమేష్, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, మాలి అనంత రెడ్డి, బండి ప్రభాకర్, బచ్చలకూరి శ్రీనివాస్,కోడి నాగరాజు, సిబ్బంది వెంకటేష్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి

**కంగ్టి, అక్టోబర్ 17, మన సాక్షి :**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల స్థాయి ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం ఎంఈవో రహీమొద్దీన్ ఎంఆర్సి కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎఫ్ఆర్ఎస్, యుడిఐఎస్ఈ ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఎఫ్ఆర్ఎస్ లో అందరు విద్యార్థుల రిజిస్ట్రేషన్ చెయ్యాలన్నారు. ప్రతి రోజు మధ్యాహ్న భోజనం వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి, పాఠశాలల పరిసరాల పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయురాలు శైలజ కుల్కర్,సీఆర్పీలు, ఉపాధ్యాయులు కిఫాయత్ అలీ, తదితరులు ఉన్నారు.

## క్షయ వ్యాధిని ప్రపంచం నుండి పంపిద్దాం

**అర్వపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



ఒకప్పుడు ప్రపంచాన్ని గడగడ ఆడించిన క్షయ మహమ్మారిని భారత దేశంలో లేకుండా తరిమికొట్టేందుకు ప్రతి ఒక్కరు కంకణం కట్టుకోవాలని అర్వపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ భూక్య నగేష్ నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని సూర్య నాయక్ తండ లో క్షయ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. దివ్య కాలికంగా ఉన్న వ్యాధులు గలవారు ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్షలు చేసుకోవాలని కోరారు. దగ్గు బరువు తక్కువ ఉండడం, షుగర్ బిపి పేషెంట్లు వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని అన్నారు. క్షయ వ్యాధిని మన దేశం నుండి తరిమికొట్టేందుకు అందరం సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక వైద్యఅధికారి కుంభం వీరయ్య గౌడ్,లాప్ టెక్నీషన్ చుక్కయ్య, ఊర్మిళ ఆశ కార్యకర్తలు హైమావతి విజయ పాల్గొన్నారు.

## ఈసీ మీరాజుద్దీన్ మరణం తీరని లోటు

**వేములపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



మండలంలోని సల్కూనూర్ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ ఉపాధి హామీ కార్యాలయం ఈసీ అండ్ ఇన్చార్జి ఏపిఓ గా పనిచేసినటువంటి మీ రాజుద్దీన్ అకాల మరణించడం జరిగింది. ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నల్గొండ జిల్లా అధ్యక్షులు అంకెపాక జనార్ధన్, సల్కునూరు గ్రామ కార్యదర్శి దివ్య లు మీరాజుద్దీన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మీ రాజుద్దీన్ గత ఏడు సంవత్సరాల నుండి మండల అధికారిగా పనిచేస్తూ ఫీల్డ్ అసిస్టెంట్లను పంచాయతీ కార్యదర్శులను,ఆఫీస్ సిబ్బందిని ఎవ్వరిని కూడా ఇబ్బంది పెట్టకుండా జిల్లాలోనే అన్ని రిపోర్టులలో వేములపల్లి మండలాన్ని ముందు ఉంచేవారు ఉపాధి హామీ కూలీలకు అందుబాటులో ఉంటూ ఎవరికి ఏ సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరించు కుంటూ మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులకు ఉపాధి హామీ కూలీల అందరికీ ఒక కుటుంబ సభ్యుడిగా ఉంటూ అందరి మనసు లలో చెరగని ముద్ర వేసిన మీరాజుద్దీన్ అకాల మరణం చెందడం తీరని లోటు అని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది దుగ్గె సైదులు ,జిపిఓ వెంకటేశ్వర్లు ,పోస్ట్ ఆఫీస్ బి పిఎం సాయి ,ఉపాధి హామీ కూలీలు బక్కమ్మ ,జ్యోతి, సరిత, వెంకన్న , ప్రతాప్ రెడ్డి, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## బిసి బందుకు మద్దతు తెలిపిన మేప

**అర్వపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీలకు 42 రెండు శాతం రిజర్వేషన్ అమలుకు బీసీలంతా కట్టుబడి ఉన్నామని ముదిరాజ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సాయిని మనోహర్ ముదిరాజ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన ముదిరాజ్ మహాసభ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ముదిరాజ్ మహాసభ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషన్ (మేప) ఆధ్వర్యంలో బీసీ బందుకు పూర్తి సహకారం అందజేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు కోల కరుణాకర్ ముదిరాజ్ తెలిపారు. బీసీలకు రాజ్యాంగ ప్రకారం ఇచ్చిన హామీలను అగ్రవర్ణాలు తొక్కిపెట్టినట్లు ఆరోపించారు. బీసీలకు రాజ్యాధికారం వచ్చినప్పుడే సమ సమాజం ఉంటుందని అన్నారు. యువకుడు సామాజిక తత్వవేత్త సమకాలీన రాజకీయ పరిస్థితులను అర్థం చేసుకునే మేధావి సాయిని మనోహర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ జాతి తోపాటు బీసీలు అంతా ఐక్యమత్యంగా రాజ్యాధికారం దిశగా పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, మేకల రాంబాబు ముదిరాజ్ సాయిని మాధవ్ ముదిరాజ్, సాయిని శ్రీకాంత్, గణేష్, కుంభం సతీష్ ,కోటి ప్రసాద్, ప్రదీప్ శ్రీకాంత్ నరేష్ రాము అశ్విన్ పాల్గొన్నారు

# జస్టిస్ సీజే గవాయి పై దాడి, వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేయాలి

**రామసముద్రం,అక్టోబర్ 17 ,మన సాక్షి:**




అన్నమయ్య జిల్లా సామాజిక పరివర్తకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం. అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ కోటా డానియల్ మాదిగ సూచనలు సలహాల మేరకు అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వై. రవీంద్రబాబు మాదిగ, సీనియర్ నాయకులు రాజేష్ మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని భారతదేశ సర్వోన్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీజే గవాయ్ పై అక్టోబర్ 7న జరిగిన దాడిని ఖండిస్తూ మండలంలోని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్,ఎంఎస్ఎఫ్, ఎంవైఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ సర్కిల్ నుండి నల్ల జెండాలతో నిరసన ప్రదర్శన తెలియజేస్తూ,ర్యాలీగా వెళ్లి రామసముద్రం మండల తహసీల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ రెడ్డె ప్ప మోమెరాండం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా వీరు మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సీజే గావాయ్ పై దాడి చేసిన రాకేష్ కిషోర్ అనే వ్యక్తిపై వెంటనే సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని అన్నారు.ఈ దాడి భారత రాజ్యాంగం పైన, సర్వోన్నత న్యాయస్థానం పైన దాడిగా భావిస్తున్నామని,ఇది అప్రజాస్వామ్యమని, జస్టిస్ సీజే గావాయ్ ఈ ఒక దళితుడు కాబట్టి, ఆయన న్యాయమూర్తి స్థానాన్ని ఓర్వలేక ఈ దాడికి పాల్పడ్డ రాకేష్ కిషోర్,పరోక్ష వ్యక్తులపై పాలకవర్గాలు వెంటనే సుమోటో కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గంగాధర్, ఎంఎస్పి సీనియర్ నాయకులు కొండప్ప, ఎంఎస్పి మండల ప్రెసిడెంట్ సుధాకర్, విహెచ్పిఎస్ మండల ప్రెసిడెంట్ విశ్వనాథ్ , ఎంఎస్ఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యం, ఎంఎస్ఎఫ్ ప్రెసిడెంట్ భాస్కర్, మైనార్టీ నాయకులు చాంద్ బాషా, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు అశోక్, యువసేన నాయకుడు ప్రశాంత్, యువసేన ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్, నవీన్ కుమార్ ,శివ, నాగ, నరసింహులు, బాలాజీ, మంజు, హరిబాబు, శశికుమార్, నరేంద్ర, రంజిత్ ,హరి, వెంకటేష్, వాసు,రెడ్డి పాతూరు రామచంద్ర, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పశువులకు టీకాలు వేయించాలి

**కంగ్టి, అక్టోబర్ 17, మన సాక్షి :**



రైతులు తమ పశువులను గాలికుంటు వ్యాధి నివారణ టికాలను తప్పనిసరిగా వేయించాలని పశు వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ముస్తాక్ అన్నారు. శుక్రవారం కంగ్టి మండల ఎన్నెమూరి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టికాల శిబిరం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో 150 ఆవులు , 125 గేదెలకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాలికుంటు వ్యాధి సోకిన పశువుల్లో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గుతుందన్నారు. రైతులు ఈ వ్యాధిని మొదటి దశలోనే పశువులను రక్షించుకోవచ్చన్నారు. పశువులున్న ప్రతి రైతు ఈ షబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పశు పోషకులు రైతులు ఉన్నారు.

## ప్రీ ప్రైమరీ పిఎంశ్రీ విద్యను అంగన్వాడిలో నిర్వహించాలి

**పెన్ పహాడ్,అక్టోబర్ 17,మన సాక్షి:**



ప్రీ. ప్రైమరీ. పి ఎం శ్రీ. విద్యను అంగన్వాడి కేంద్రాల్లో నియమించాలని కోరుతూ శుక్రవారం పెన్ పహాడ్ ఎమ్మార్సీ కార్యాలయంలో ఎం ఈ ఓ, నకిరికంటి రవి కి అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ( సిఐటియు) సంఘం జిల్లా అధ్యక్షురాలు బొలి శెట్టి భాస్కరమ్మ మండల అంగన్వాడి టీచర్లు కలసి వినతి పత్రం అందజేశారు. విద్యాబోధన బాధ్యతలు అంగన్వాడి టీచర్లు హెల్పర్లకు ఇవ్వాలి.విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని గాక అదనంగా అంగన్వాడి టీచర్లకు హెల్పర్లకు చెల్లించాలి.ఆరు సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్లో చదవడానికి అనుమతి ఇవ్వకూడదు ఐసిడిఎస్ కు సంబంధం లేని బిఎల్ఓ తదితర అదనపు బాధ్యతలను రద్దు చేయాలి అంగన్వాడీలో టీచర్స్ హెల్పర్స్ కాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. అనే డిమాండ్లతో కూడిన వినతిపత్రం ను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎం ఈ ఓ రవి మాట్లాడుతూ... ఇట్టి సమాచారాన్ని జిల్లా ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొస్తానని వారికి ఆయన హామీ ఇచ్చాడు.ఈ కార్యక్రమంలో మండల అంగన్వాడి టీచర్లు హెల్పర్లు ( సిఐటియు ) సంఘం అధ్యక్షురాలు సంగిరెడ్డి లక్ష్మి. స్వరూప రాణి. దుర్గమ్మ జయమ్మ. లక్ష్మి.సరిత. పద్మజ విజయ ఊర్మిళ పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కుల పంపిణీ



**కేతేపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

కేతేపల్లి మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు ఎల్ఓసి చెక్కులను నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శుక్రవారం అందించారు. చెరుకుపల్లి గ్రామానికి చెందిన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వల్లపు పద్మ కు రు. 2,50,000, లు, వల్దాసు వెంకటమ్మ కు ఒక లక్ష రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఎల్ఓసి కాపీలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులను తమ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా ఆదుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా ఆయుధ పూజ వేడుకలు

**రామసముద్రం,అక్టోబర్ 17,మన సాక్షి:**



అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని సబ్ స్టేషన్ సుబ్రహ్మణ్యం పెట్రోల్ బంక్ లలో శుక్రవారం పాలబత్తుల సుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు, విద్యుత్ శాఖ డి ఈ ఈ హరి కుమార్,ఏఇ మస్తాన్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా ఆయుధ పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో అమ్మవారికి పలురకాల పుష్పాలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన అర్చకులు ఈ కార్యక్రమంలో ఏ డి,ఏ ఈ విద్యుత్ సిబ్బంది అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం సబ్ స్టేషన్ కార్యాలయం లో ఆయుధ పూజలు ఘనంగా నిర్వహించారు.అనంతరం తీర్థప్రసాధాలను ప్రజలకు, సిబ్బందికి అందజేశారు.వేడుకలలో, ఏ డి హరికుమార్,ఎ ఈ మస్తాన్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలోని పాలాభత్తుల సుబ్రహ్మణ్యం వారి కుమారులు శ్రీనివాసులు చంద్ర హెచ్ పి పెట్రోల్ బంక్,రైస్ మిల్ లలో విద్యుత్ దీపాలు,పచ్చని తోరనాలు కట్టి అత్యంత వైభవంగా దసరా ఆయుధ పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అర్చకులు అనిల్ స్వామి వేదమంత్రాలతో వాహనాలకు పరిశ్రమలకు పూజలు నిర్వహించి పాలాబత్తుల కుటుంబ ఆశీర్వాదములతో దీవించి తీర్థ ప్రసాదాలు అందజేశారు .

## మాజీ ఎమ్మెల్యే పేరు పై స్థలం విరాళం



**పెన్ పహాడ్,అక్టోబర్ 17,మన సాక్షి:**

మండల పరిధిలోని అని రెడ్డిగూడెం గ్రామానికి చెందిన గ్రామములో జన్మించిన , అప్పటి నాగారం బ్లాక్ 1963 లో మాజీ ఎమ్మెల్యే అనిరెడ్డి రంగారెడ్డి జ్ఞాపకార్థం అతని కుమారుడు పెన్ పహాడ్ మాజీ వైస్ ఎంపీపీ , మాచారం మాజీ సర్పంచ్ అని రెడ్డి వెంకట్ రెడ్డి మండల పరిధిలోని గూడెపుకుంట తండా కు నూతనముగా మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 500 గజాల స్థలము మాజీ ఎమ్మెల్యే అనిరెడ్డి రంగారెడ్డి పేరుపై పెన్ పహాడ్ మండలాభివృద్ధి అధికారికి ఏ. జానయ్యకు స్థలమును గ్రామపంచాయతీ భవన నిర్మాణమునకు స్థల దాతగా ధ్రువీకరణ పత్రాన్ని అధికారులకు అందజేసినారు. ఈ సందర్భంగా అని రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మాచారం గ్రామపంచాయతీలో సర్పంచ్ గా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవాభావంతో ఉన్నామని ఇప్పటికి కూడా ప్రజలకు అందుబాటులో ఉంటూ మా వంతుగా సహాయ సహకారాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. నూతనముగా మంజూరైన గూడెపుకుంట గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి మా నాన్న అని రెడ్డి రంగారెడ్డి పేరుపై స్థలం విరాళముగా ఇవ్వడం ఎంతో పుణ్యఫలమని ఆయన అన్నారు. ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపీఓ బీస్ రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సతీష్ కుమార్, జి లచ్చిరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలి

**దేవరకొండ,అక్టోబర్ 17,మన సాక్షి:**




దేవరకొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. జాతీయ సేవా పథకం యూనిట్ 1 మరియు 3 సంయుక్త ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరం శుక్రవారం తాటికొల్ గ్రామంలో ఘనంగా ప్రారంభమైంది. అక్టోబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 23వ తేదీ వరకు ఈ శిబిరం కొనసాగనుంది అన్నారు. ఈ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్. కోఆర్డినేటర్ డా.పి. మద్దిలేటి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి సామాజిక సేవలో చురుగ్గా పాల్గొనాలని తద్వారా సమాజం పట్ల బాధ్యతను పెంచుకోవాలని ఉద్బోధించారు. సామాజిక సేవ విద్యార్థి జీవితంలో ఒక ముఖ్యమైన భాగమని ఇది వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్, ఎన్.ఎస్.ఎస్. చైర్మన్ డా.ఎస్. రమేష్ , ఎన్.ఎస్.ఎస్. శిబిరాల ద్వారా విద్యార్థులలో సేవా దృక్పథం క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ ఆఫీసర్లు జయప్రకాశ్ నారాయణ వి. నరసింహతో పాటు, తాటికొల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బక్కయ్య, ఇంచార్జ్ హెచ్.ఎం. గంగాధర్ పాల్గొన్నారు. వీరందరూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు శిబిరాన్ని విజయవంతం చేయడంలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఏడు రోజుల పాటు జరిగే ఈ ప్రత్యేక శిబిరంలో కళాశాల విద్యార్థులు గ్రామ పరిశుభ్రత, ప్లాస్టిక్ నివారణ, మొక్కలు నాటడం, ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు, సామాజిక సమస్యలపై చర్చలు వంటి పలు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ శిబిరం ద్వారా తాటికొల్ గ్రామంలో సామాజిక మార్పుకు కృషి చేయనున్నట్లు ఎన్.ఎస్.ఎస్. అధికారులు తెలిపారు.

## ప్రముఖ బుర్రకథ కళాకారునికి జాతీయ నంది అవార్డు

**చింతపల్లి, అక్టోబర్ 17,మన సాక్షి:**



గత 50 సంవత్సరాల సుదీర్ఘ విశిష్ట పౌరాణిక, చారిత్రాత్మక, పోరాట జీవిత చరిత్రల ను ఉనికి పుచ్చుకొని నల్లగొండ జిల్లా వ్యాప్తంగా బుర్రకథ రూపంలో వివిధ వేదికలపై నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామానికి చెందిన బహుముఖ ప్రజ్ఞాశాలి బుర్రకథ కళాకారుడు బాణాల రంగాచారి ప్రదర్శించిన కలను గుర్తించి వారికి జాతీయ నంది అవార్డును తెలుగు వెలుగు సాహితీ వేదిక వారు మండలి వెంకట కృష్ణారావు శతజయంతోత్సవాల సందర్భంగా 20 25 - 2026 కు ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా గురువారం హైదరాబాదులోని చిక్కడపల్లి హైదరాబాద్ లోని త్యాగరాయగానసభ, కళా వెంకట దీక్షితులు, కళా వేదిక ఆవరణలో జాతీయ స్వచ్ఛంద సంస్థ తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ బుర్రకథ కళాకారుడైన బాణాల రంగాచారికి సరస్వతీ మాత ఉపాసకులు ప్రముఖ జ్యోతిష్య నిపుణులు బ్రహ్మశ్రీ డాక్టర్ దైవజ్ఞశర్మ జాతీయ నంది ఉత్తమ అవార్డును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దైవసంకల్పంతోనే కళారూపాలు అందిపుచ్చుకొని ప్రదర్శించ బడతారని వారన్నారు. ఈ సృష్టిలో కలలు కనే వారు కొందరు ఉంటే, ప్రదర్శించేవారు కొందరు ఉంటారని, అది దైవసంకల్పితమే తప్ప, మానవ సంకల్పితం కాదన్నారు. 64 కలలలో బుర్రకథ కూడా ఒక దైవ సంకల్పితమే అన్నారు. నంది అవార్డు గ్రహీత బాణాల రంగాచారి ( గొల్లపల్లి మాజీ సర్పంచ్) ఈ అవార్డు పొందడం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు. మరుగున పడిపోతున్న ఇలాంటి ఎంతోమంది కళాకారులను తెలుగు వెలుగు సాహితి వేదిక మరింత ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి గుర్తింపు తెస్తామన్నారు. బాణాల రంగాచారి జాతీయ నంది అవార్డు పొందడం పట్ల వారికి తెలుగు వెలుగు సాహితీ వేదిక తరపున ప్రత్యేక అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు వంగాల శాంతికృష్ణ ఆచార్యులు, కార్యనిర్వాకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడలు మండలి లక్ష్మణ్ బాయ్, జాతీయ యువత అధ్యక్షులు అద్దంకి నాగరాజు, తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకులాభారం కృష్ణమోహన్రావు, మాజీ మేయర్ బండ కార్తికేయ రెడ్డి ప్రముఖులు ఏ కిరణ్ కుమార్, విశ్వ కళా రత్న పోలజ్ రోజ్ కుమారాచార్యులు, మాసాని కృష్ణారెడ్డి, వివిధ రంగాల కళాకారులు ప్రముఖులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## బీసీ బంద్ కు సిపిఎం మద్దతు

**పెన్ పహాడ్, అక్టోబర్ 17,మన సాక్షి:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 18న బీసీ జేఏసీ తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్షంగా బంద్ లో సిపిఎం పాల్గొంటు%శీ% దని ఈ బందుకు ప్రతి ఒక్కరు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పెన్ ప హాడ్ మండల కేంద్రంలో జరిగిన సిపిఎం మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన వర్గాలకు జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును గవర్నర్, రాష్ట్రపతులు ఆమోదించకుండా బిల్లును పక్కకు పెట్టడం దురదృష్టకరమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ల చట్టం చేయకుండా అడ్డుకుంటూ తెలంగాణలో మాత్రం బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇస్తామని బిజెపి చెప్పడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం అన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుపడుతుంది బిజెపి ప్రభుత్వమే అన్నారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, మండల కార్యదర్శి గుంజ వెంకటేశ్వర్లు, వీరబోయిన రవి, చినపంగి నర్సయ్య, గోపాలదాస్ సైదులు పాల్గొన్నారు.

## ఓట్లు దోచుకున్న బిజెపి నాయకులు



**అర్వపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరిగిందని ప్రపంచానికి చాటి చెప్పిన నిజాయితీ గల నాయకుడు రాహుల్ గాంధీ మాత్రమే అని రాష్ట్రం మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు రేఖ ఫౌండేషన్ చైర్మన్ బోయినపల్లి రేఖ అన్నారు. శుక్రవారం తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ విలేకరులతో మాట్లాడారు. బీహార్ రాష్ట్రంలో లక్షలాది ఓట్లను తొలగించి ఓట్ల చోరీకి ఎలక్షన్ కమిషన్ పని చేసిందని సాక్షా రుజువులతో సహా నిరూపించిన ఘనత రాహుల్ గాంధీకి దక్కిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళ కాంగ్రెస్ నాయకురాలు జిల్లా నియోజకవర్గ మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థలు ఎన్ఓసి తప్పనిసరిగా కలిగి ఉండాలి

**గోదావరిఖని టౌన్,అక్టోబర్ 17,మన సాక్షి:**



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలు , కళాశాలలు విద్యా సంస్థలు నడపడానికి కావలసిన నిరభ్యంతర ధృవీకరణ పత్రం ( ఎన్ ఓ సి ) తో పాటు పారిశుద్ధ్య ధృవీకరణ పత్రం ( శానిటేషన్ సర్టిఫికేట్ ) తప్పనిసరిగా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఈ విద్యా సంవత్సరానికి సంబందించి ధృవీకరణ పత్రాలు పొందని విద్యా సంస్థల నిర్వాహకులు నిర్ణీత ధరఖాస్తు ఫారం పూరించి అవసరమైన డాక్యుమెంట్లు సమర్పించి ఒక్కొక్క ధృవీకరణ పత్రానికి రూ . 10,000/- రుసు%శీ% చెల్లి%శీ%చి నగర పాలక సంస్థ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. ఆ పిదప అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాక సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందని అన్నారు. తనిఖీలు నిర్వహించినప్పుడు చెల్లుబాటులో ఉన్న ఎన్ ఓ సి, శానిటేషన్ సర్టిఫికేట్ లేనట్లయితే జరిమానా విధించడంతో పాటు సదరు విద్యా సంస్థపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యా సంస్థల నిర్వాహకులు సకాలంలో ధృవీకరణ పత్రాలు పొంది సహకరించాలని కోరారు.

# ఈ ముఠా మామూలోళ్లు కాదు

## అమాయక ప్రజలే వారి టార్గెట్

## నిందితుల వివరాలు వెల్లడించిన ఏఎస్పీ మౌనిక




**దేవరకొండ,అక్టోబర్ 17,మన సాక్షి :**

నల్లగొండ జిల్లాలో అధిక వడ్డీ ఆశ చూపి అమాయక ప్రజల వద్ద నుండి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసగించిన కేసులో నలుగురు ప్రధాన ఏజెంట్లను అరెస్టు చేసినట్లు దేవరకొండ ఏఎస్పీ మౌనిక తెలిపారు. శుక్రవారం దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా నల్గొండ జిల్లాలో 'అధిక వడ్డీ' పేరుతో ప్రజలను ఆకర్షించి వారి కష్టార్జితాన్ని కొల్లగొడుతున్న ముఠాపై మేము దృష్టి పెట్టాము అన్నారు. ప్రధాన నిందితుడు రామవత్ బాలాజీ నాయక్‌ను ఇప్పటికే అరెస్టు చేయడం జరిగింది. శుక్రవారం ఈ కేసులో కీలకంగా వ్యవహరించిన నలుగురు ఏజెంట్లను అరెస్టు చేసి వారి వద్ద నుండి కోట్లాది రూపాయల విలువైన ఆస్తులను డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నాము అని ఏఎస్పీ మౌనిక మీడియాకు వివరించారు.అరెస్ట్ అయిన నిందితులు నలుగురూ నల్గొండ జిల్లా వద్దపట్ల పి.ఏ. పల్లి మండలం, పలుగుతండ గ్రామానికి చెందినవారు:చిరంజీవి,రమేష్ నాయక్,రామవత్ సురేష్,రామావత్ వినోద్ నిందితులు బాలాజీ నాయక్ నేతృత్వంలో ఆర్ బి ఎన్ సాఫ్ట్‌వేర్ కంపెనీ పేరు చెప్పి అధిక వడ్డీ ఆశను చూపించారు. ముఖ్యంగా ఖరీదైన కార్లలో తిరగడం లగ్జరీ ఇళ్లు, బంగారు ఆభరణాలు బహిరంగంగా ప్రదర్శించడం ద్వారా ప్రజలను ఆకర్షించారు. తమలాగే విలాసవంతమైన జీవితాలు గడపవచ్చని మాయమాటలు చెప్పి మొదట వడ్డీ సక్రమంగా చెల్లించి మరింత మందిని ఈ మోసపు వలలోకి లాగారు. అధిక మొత్తంలో డబ్బులు పోగైన తర్వాత పారిపోవాలని వీరు ప్లాన్ చేసుకున్నారు. వీరిపై గుడిపల్లి పోలీస్ స్టేషన్‌లో సంబంధిత సెక్షన్ల కింద ముఖ్యంగా సెక్షన్ 5 ఆఫ్ టీఎస్ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 1999 కింద కేసులు నమోదు చేయబడ్డాయి అని ఏఎస్పీ స్పష్టం చేశారు.

**స్వాధీనం చేసుకున్న ఆస్తుల వివరాలు:**
దర్యాప్తులో భాగంగా ఈ ఏజెంట్లు అక్రమంగా సంపాదించిన సొమ్ముతో కొనుగోలు చేసిన ఆస్తులను సీజ్ చేసినట్లు ఏఎస్పి మౌనిక తెలిపారు. మొత్తం ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్లను సీజ్ చేశామని వాటిలో ప్రధానంగా కొండమల్లేపల్లి, మిర్యాలగూడ ప్రాంతాలలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, భూములు ఉన్నాయి. వీటి విలువ కోట్లలో ఉంది అన్నారు. ఫార్చునర్, ఇన్నోవా క్రిష్ట, రెనాల్డ్ ట్రైబర్ వంటి ఖరీదైన కార్లు,దాదాపు 50 తులాలకు పైగా బంగారు ఆభరణాలు, విలువైన సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు .

**బాధితులకు ఏఎస్పీ మౌనిక విజ్ఞప్తి:**
చివరిగా ఏఎస్పీ మౌనిక జిల్లా ప్రజలకు ప్రత్యేకంగా బాధితులకు కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు. జిల్లా ప్రజలందరూ అధిక వడ్డీ వ్యాపారాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు. సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశతో ఇటువంటి మోసపూరిత పథకాలలో పెట్టుబడులు పెట్టి మోసపోవద్దు అన్నారు.



మేము తీసుకున్న చర్యల కారణంగా ఎవరూ కూడా ఆందోళన చెందవద్దు లేదా వత్తిడికి లోనై తప్పుడు నిర్ణయాలు తీసుకోకూడదు అన్నారు. బాధితులు ఎవరైనా ఉంటే వారు మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా వెంటనే వారి వద్ద ఉన్న అన్ని పత్రాలతో (డబ్బు ఇచ్చిన రసీదులు, పత్రాలు) నేరుగా గుడిపల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి కేసులు నమోదు చేసుకోవాలి అన్నారు. చట్టపరంగా వారికి న్యాయం జరిగేలా అక్రమంగా సంపాదించిన ఈ ఆస్తులను చట్టబద్ధంగా వారికి తిరిగి ఇప్పించేందుకు మా వంతు కృషి చేస్తాము అన్నారు. జిల్లాలో ఇటువంటి మోసాలను ఉపేక్షించేది లేదు అని ఏఎస్పి మౌనిక గట్టిగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి సిఐ నవీన్, ఎస్సై అజ్మీరా రమేష్, గుడిపల్లి ఎస్సై నర్సింహులు, గుర్రంపోడ్ ఎస్సై మధు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శన

**కేతేపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



కేతేపల్లి మండల పరిధిలోని చీకటి గూడెం, కొర్లపహాడ్, ఇను పాముల, కొండకింది గూడెం గ్రామాలలో ఏర్పాటు చేసిన వానాకాలం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేతేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి. పురుషోత్తం శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర పర్యటనలో రైతులతో ధాన్యం కొనుగోలు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకోవటం జరిగింది. రైతులు తప్పనిసరిగా తమ ధాన్యాన్ని తాలు గింజలు లేకుండా శుభ్రం చేయాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు నిర్వాహకులు ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు విధిగా పాటించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే మిల్లులకు పంపించవలసిందిగా తెలిపారు. వ్యవసాయశాఖ ద్వారా ధాన్యం తేమశాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు విషయంలో రైతులకు అవగాహన కల్పించటం జరుగుతున్నదని తెలిపారు. అనంతరం ఆయన పత్తి రైతులకు పలు సూచనలు అందించారు. మండలంలోని పత్తి సాగు చేసిన రైతులు అందరూ కూడా ఈసారి తప్పనిసరిగా కప్ప -కిసాన్ యాప్ లో స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత మాత్రమే సంబంధిత మిల్లులకు తమ పత్తి అమ్మకానికివెళ్లాలని ఆయన తెలిపారు. అదేవిధంగా పత్తి రైతులు తమ ఫోన్ నెంబర్ మార్చుకోవాలి అంటే సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాలకు వస్తున్నారు కావున వారిచే మార్పించుకోగలరని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. పురుషోత్తం, పి ఎ సి ఎస్ మానిటరింగ్ అధికారి వంశీ, ఏఈఓ నాగరాజు, పిఏసిఎస్. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**అనంతగిరి,అక్టోబర్ 17,మన సాక్షి:**




అనంతగిరి మండల ఫరిధిలోని వాయిలసింగవరం గ్రామంలో పాస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అనంతగిరి మండల తహసీల్దార్ హిమబిందు,చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు ప్రారంభించినారు.ఈ సంధర్భంగా తహశీల్దార్ హిమబిందు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సన్నరకం ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఏగ్రేడ్ ధాన్యానికి 2389 రూపాయలు బిగ్రేడ్ సన్నరకం ధాన్యానికి 2369 రూపాయల మద్దతు ధరను ప్రభుత్వం చెల్లిస్తుందని అన్నారు. క్వింటాకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందని అన్నారు రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో విక్రయించి లాభాలు పొందాలని అన్నారు కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతులు తమ యొక్క పట్టాదారు పాసు పుస్తకం జీరాక్స్ ఆధార్ కార్డు జీరాక్స్ బ్యాంకు ఎకౌంట్ జీరాక్స్ ప్రతులను కొనుగోలు కేంద్రం సిబ్బందికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొల్లు వీరయ్య సిఈవో కొల్లు ప్రభాకర్ రావు ఏఈవో అన్వేష్ కొనుగోలు కేంద్రం ఇన్చార్జి మోతుకూరి రాజారావు డైరెక్టర్ బడేటి అంజయ్య రైతులు కొల్లు సుబ్బారావు బుర్రా చిన వెంకన్న గూడపురి వున్నయ్య దేవులపల్లి నరసింహారావుబుర్రా నాగమల్లేశ్వర రావు వీరబోయిన సైదులు గద్దె వెంకటేశ్వర్లు పుల్లయ్య ముత్తేష్ బుర్రా సైదులుతదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి హై స్కూల్‌లో ఎస్.ఎల్.సీ కార్యక్రమం



**గోదావరిఖని టౌన్ అక్టోబర్ 17,మన సాక్షి :**

స్థానిక అడ్డగుంటపల్లిలోని కృష్ణవేణి హై స్కూల్ లో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ (ఎస్ ఎల్ సీ ) కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను ప్రాజెక్టుల ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్ రెడ్డి, లీడ్ ఎఈ ఎం ఐశ్వర్య లు విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు తాము నేర్చుకున్న విషయాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం ఎంతో గొప్ప అవకాశమని తెలిపారు. ఇలాంటి ప్రదర్శనలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు.విద్యార్థులను ప్రోత్సహిస్తూ, వారి సృజనాత్మక తను ప్రశంసించారు. విద్యార్థులు సైన్స్, టెక్నాలజీ, ఆర్ట్స్, భాషా ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పోషకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

ప్రజా సమస్యల పరిష్కరించేందుకే పాదయాత్ర చేపడుతున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ కేఎంఆర్ ఎస్టేట్ కాలనీలో నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే గాంధీ పాదయాత్ర చేపట్టారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో నిత్యం డ్రైనేజి పొంగి పొర్లుతుందని ,ఔట్ లెట్ సరిగ్గా లేక రోడ్ల పై ప్రవహిస్తుందని ,డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరించాలని, సీసీ రోడ్లు వేయాలని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపర్చాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో నెలకొన్న డ్రైనేజి సమస్యను వెంటనే పరిష్కరిస్తామని, మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు పూడిక తీసి నీటి ప్రవాహం సాఫీగా సాగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ఔట్ లెట్ సమస్య ను త్వరితగతిన పరిష్కరించాలని జలమండలి అధికారులకు ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. అవసరమున్న చోట మ్యాన్ హోల్స్ పునరుద్ధరించాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని. త్వరలనే సీసీ రోడ్డు ఏర్పాటు చేస్తామని, కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పంట వివరాలు నమోదు చేసుకోవాలి

**అడవిదేవులపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో కపాస్ కిసాన్ వ్యాప్ ద్వారా నేరుగా సిసిఐకు అమ్ముటకు రైతులకు మండల వ్యవసాయ అధికారిని జి సరిత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలం 2025-26 సంవత్సరానికి గాను పత్తి పంట వేసిన రైతులు పత్తిని అమ్ముకొనుటకు ముందుగా సాగు చేసిన పత్తి పంట వివరాలను సంబంధిత ఏఈఓ లకు సమర్పించి పంట వివరాలను నమోదు చేసుకోవాలని,నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్ సరైనదో కాదో ఒక్కసారి సరి చూచుకోవాలని, మొబైల్ నెంబర్ మార్చుకోవాలంటే సంబంధిత ఏఈఓ ద్వారా అప్డేట్ చేసుకోవాలని అన్నారు.పత్తి పంట వేసిన రైతులు మొబైల్ నెంబర్ అప్డేట్ కొరకు 17 అక్టోబర్ 2025 అడవిదేవులపల్లి,బాలంపల్లి,18 అక్టోబర్ 2025, అడవిదేవులపల్లి, మొల్కచర్ల 21 అక్టోబర్ 2025, ఉల్సాయిపాలెం, చిట్యాల,22 అక్టోబర్ 2025 ముది మాణిక్యం,కొత్త నందికొండ, 23 అక్టోబర్ 2025 ముది మాణిక్యం, మొల్కచర్ల,24 అక్టోబర్ 2025 అడవిదేవులపల్లి, బాలంపల్లి,గ్రామాలలో అందుబాటులో ఉంటారన్నారు. పత్తి పంట వేసిన రైతులు మొబైల్ నెంబర్ అప్డేట్ కొరకు ఏఈఓ లను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, కపాస్ కిసాన్ వ్యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకున్న వారు మాత్రమే సిసిఐ ద్వారా కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులు కపాస్ కిసాన్ వ్యాప్ ప్లే స్టోర్లో డౌన్లోడ్ చేసుకొని, స్లాట్ బుక్ చేసి సిసి కి పత్తిని మద్దతు ధరకు అమ్ముకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో అడవిదేవులపల్లి ఏఈఓ లావణ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన

**జగిత్యాల,అక్టోబర్ 17,మన సాక్షి:**



జగిత్యాల ధరూర్ జడ్ పి హెచ్ ఎస్ క్యాంప్ పాఠశాలలోని విద్యార్థులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ విభాగం అధికారులు మురళి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లైయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్, బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్, జలీల్ పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు పరిశీలన

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



శేరిలింగంపల్లి డివిజన్ శ్రీరామ్ నగర్ బీ బ్లాక్ కాలనీలో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాలనీవాసులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ.సిసి రోడ్ల నిర్మాణంలో ఎలాంటి రాజీ లేకుండా నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని పాదచారులకు ప్రజలకు ఇబ్బంది లేకుండా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, జగన్మోహన్ రెడ్డి, క్రాంతి కిరణ్, నాగరాజు, నర్సింగ్ రావు, మోహన్ రెడ్డి స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన మాజీ సర్పంచ్ కు పరామర్శ

**వెల్దండ,అక్టోబర్ 17, మన సాక్షి:**



మండల పరిధిలోని గానుగట్టు తండా మాజీ సర్పంచ్ పత్య నాయక్ ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెల్దండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించారు. గురువారం రాత్రి హైదరాబాద్ - శ్రీశైలం ప్రధాన రహదారి పై ద్విచక్ర వాహనంపై వస్తున్న పత్య నాయక్ ను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి తీవ్ర గాయాల పాలయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి పత్యా నాయక్ ఆరోగ్య పరిస్థితిని ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. పత్యా నాయక్ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యేతో పాటు కల్వకుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ యాదవ్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు ఉన్నారు.

# రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ సంపూర్ణ మద్దతు

**గోదావరిఖని టౌన్ అక్టోబర్ 17, మన సాక్షి:**

బిసి జేఏసీ శనివారం తలపెట్టిన రాష్ట్ర బంద్ కు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ఏఐఎస్ఎఫ్ పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం తెలిపారు. బీసీ రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహా లోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బీసీ బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉన్నదని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ మీద ఉన్న హైకోర్టు స్టే విధించడంతో రిజర్వేషన్ల అమలు స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. దీనికి ప్రధాన కారణం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వమేనని ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు ,కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి వారి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు కేంద్రానికి పంపించిన స్పందించలేదన్నారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.

# కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయం ఆకస్మిక తనిఖీ

## జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 17,మన సాక్షి:**



ధర్మపురి పట్టణంలోని కస్తూర్బ గాంధీ బాలికల విద్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేసారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య, విధ్యల పట్ల శ్రద్ధ చూపాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం భోజనం నిర్వహణను, వంట సరుకుల నాణ్యతను, స్టోర్ రూమ్ లో గల బియ్యం నాణ్యతను పరిశీలించి వంట నిర్వాహకులను ప్రభుత్వ ఆదేశానుసారం మెను ప్రకారంగా,శుభ్రమైన వాతావరణంలోనే విద్యార్థులకు వండి వడ్డించాలని సూచించారు. పాఠశాలలో ఉన్నటువంటి ఖాళీ స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు. విద్యాలయం చుట్టూ ఉన్న పరిసరాల శుభ్రతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి భోజన తీరు పట్ల ఉపాధ్యాయులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, డిఈఓ కే. రాము, ధర్మపురి తహసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలుకు సిద్ధం కావాలి

**జగిత్యాల,అక్టోబర్ 17,మన సాక్షి:**




జగిత్యాల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ సమావేశం నిర్వహించారు. జిల్లాలో వరి కోతలు ప్రణాళికా బద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులుహాప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు.సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కాంట చేయాలని ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బంది నియమించుకోవాలని తెలిపారు. 2025 వానాకాలం సీజన్ నందు ధాన్యం నగదు, బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.

గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్ మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు.వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలని అన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాల్లో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్ లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పన పై చర్యలు తీసుకోవాలని అన్నారు.

దాన్యం కొనుగోలు క్రమ పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలని అన్నారు. లోతట్టు ప్రాంతాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించ వద్దని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన వస్తువులు కల్పించాలని అన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోలు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోలు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలని అన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి,జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, డిసివో మనోజ్ కుమార్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సాగర్‌కు ఆంధ్ర గవర్నర్ రాక

## పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్

**నాగార్జునసాగర్, అక్టోబర్ 17, మన సాక్షి**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కుటుంబ సమేతంగా నాగార్జునసాగర్ ను సందర్శించనున్న సందర్భముగా జిల్లా కలెక్టర్ శుక్రవారం సాగర్ లోని ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ శనివారం నుండి రెండు రోజులపాటు నాగార్జునసాగర్ లో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 11: 50 నిమిషములకు హెలికాప్టర్లో సాగర్ కు చేరుకొని తెలంగాణ టూరిజం విజయ విహార్ అతిథి గృహంలో భోజనం అనంతరం తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జున కొండను సందర్శించనున్నారు. ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు తిరిగి హెలికాప్టర్లో వెళ్ళనున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ నారాయణ అమిత్ గవర్నర్ పర్యటనకు సంబంధించిన పలు శాఖల అధికారులతో శుక్రవారం విజయ విహార సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించి గవర్నర్ పర్యటన విజయవంతం అయ్యేలా సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో బీసీ గురుకుల పాఠశాల ప్రాంగణంలోని హెలిపాడ్ను, లాంచి స్టేషన్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వీరితోపాటు అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్, మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు, సిఐ శ్రీను నాయక్, డిస్టిక్ టూరిజం ఆఫీసర్ శివాజీ, పెద్దవూర తాసిల్దార్ శాంతి లాల్, ఆర్ ఐ దండా శ్రీనివాస్ రెడ్డి,వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో కోఆర్డినేటర్ మాతృ నాయక్, ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి, సాగర్ డ్యాం సూపరిడెంట్ ఇంజనీర్ మల్లికార్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సీతారాం, నందికొండ మున్సిపల్ కమిషనర్ వేణు, ఎలక్ట్రికల్ డి ఈ శ్రీనివాస్ చారి, ఏఈ కళ్యాణి, అటవీ శాఖ, అగ్నిమాపక శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు, రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

# పాపిరెడ్డి కాలనీలో మన బస్తీ బాట

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



శేరిలింగంపల్లిలోని పాపిరెడ్డి కాలనీలో గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గ నాయకుడు మారబోయిన రవి యాదవ్ పాపిరెడ్డి కాలనీలో 11 వ రోజు మన బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు తాగునీటికి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, డ్రైనేజీ సరిగ్గా లేకపోవడంతో ప్రజల నివాసాల్లోకి మురుగు నీరు చేరుతుందని, రహదారులు సరిగ్గా లేవని, వీధి దీపాల సమస్య ఉందని అన్నారు. వెంటనే సంబంధిత శాఖలకు చెందిన అధికారులపై ఒత్తిడి తెచ్చి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కే.ఎన్.రాములు, వెంకటరెడ్డి, వెంకటాచారి, గడ్డం శ్రీనివాస్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్, నవీన్ గౌడ్, ఆర్.జమ్మయ్య, సాయి నందన్ ముదిరాజ్, పవన్, శంకర్, శ్రీకాంత్ యాదవ్, వడ్డె శ్రీనివాస్, రాంబాబు, వెంకట్ యాదవ్, జంగయ్య, కె రాజు చారి, రమేష్, అనిల్ యాదవ్, సతీష్ గౌడ్, మున్నా, స్వామి ముదిరాజ్, శివాజీ, వెంకట్, కృష్ణ, నర్సింహా, ఐలు మల్లయ్య, బాలరాజ్, రజాక్, శశికళ, పద్మ, నాగమణి, గుంజ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పాదయాత్ర ప్రారంభోత్సవం



**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో జరిగిన శబరిమల మహా పాదయాత్ర ప్రారంభోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి లు పాల్గొన్నారు.అనంతరం అయ్యప్ప స్వాములు భక్తులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ స్వాములకు అన్న ప్రసాదాలు వడ్డించారు.ఈ కార్యక్రమంలో మాదాపూర్ ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు మౌలిక వసతుల కల్పన ముఖ్యం

**తూప్రాన్, అక్టోబర్ 17,మన సాక్షి:**




పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న నిరుపేద విద్యార్థులకు మౌలిక వసతుల కల్పించడం ఎంతో ముఖ్యం అని జిల్లా విద్యాధికారి రాదా కిషన్ అన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండలం లోని కుచారం గ్రామం పరిధిలోని డిలాయి లోని ప్రాథమిక పాఠశాలలో ని విద్యార్థులకు ప్రమిద ట్రస్ట్, ఎస్జిటియూ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూలు బ్యాగ్స్ , నోటుబుక్స్ స్టేషనరీ వస్తువుల ను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దిలాయి పాఠశాల దాదాపు 10 సంవత్సరాల తర్వాత ఈ సంవత్సరం పునఃప్రారంభం చేయడం జరిగిందని ఇందులో దాదాపు 40 మంది విద్యార్థులు ఉన్నారని పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను డెప్యూటేషన్ పైన కేటాయించడం జరిగిందని తెలిపారు.అదేవిదంగా కుచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ని విద్యార్థులకు గ్రామానికి చెందిన ప్రొఫెసర్ ఉదయ్ రంజన్ గౌడ్, హైదరాబాద్ సిక్లిస్ట్ ఆధ్వర్యంలో షూస్, లను అందచేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు

# భూ భారతి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



**జగిత్యాల, అక్టోబర్ 17,మన సాక్షి:**

జగిత్యాల జిల్లా ధర్మపురి తహసిల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్లను ప్రజలకు అందించవలసిందిగాహా అధికారులకు ఆదేశించారు.అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పునఃనిర్మాణం పనులకు సంబంధించిన భూసేకరణ పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూ డివిజనల్ అధికారిహామధుసూదన్, ధర్మపురి మండలం ఎమ్మార్వో శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చందానగర్ లో బిసి జేఏసీ ఆందోళన

**శేరిలింగంపల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:**



తెలంగాణలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ బిసి జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శేరిలింగంపల్లి బిసి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం చందానగర్ లోని డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి సంఘాల నాయకులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్రలు చేస్తున్న వ్యతిరేక శక్తులకు సద్బుద్ధిని ప్రసాదించాలని కోరుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వినతిపత్రాన్ని జేఏసీ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్, కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మాజీ కో చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, తెలంగాణ బిసి కుల సంఘాల జేఏసీ కన్వీనర్ ఉప్పరి శేఖర్ సగర, జేఏసీ నాయకులు తుడి ప్రవీణ్, మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిసి ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బేరి రామచందర్ యాదవ్ లు మాట్లాడుతూ దేశంలో స్వతంత్రం వచ్చిన నాటినుంచి నేటి వరకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కేవలం బిసి లకు మాత్రమే లేవని ఆవేదన వ్యక్తం చేశారు.18 వ తేదీన బంద్ ఫర్ జస్టిస్ పేరుతో తలపెట్టిన తెలంగాణ బంద్ ను సంపూర్ణంగా విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కె సాయన్న ముదిరాజ్, జేఏసీ నాయకులు ఉప్పల ఏకాంత్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర సలహాదారులు కెపి రామ్ సగర, బిసి యువజన సంఘం అధ్యక్షుడు కుమార్ యాదవ్, జేఏసీ నాయకులు రవీందర్ గౌడ్, చెన్నం రాజు ముదిరాజ్, అడ్వకేట్ రమేష్ బీసీ సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థిక సహాయం



**వెల్దండ,అక్టోబర్ 17,మన సాక్షి:**

వెల్దండ మండల పరిధిలోని గానుగట్టు తండా మాజీ సర్పంచ్ పత్యా నాయక్, చెర్కూరు గ్రామానికి చెందిన శ్రీను గురువారం రాత్రి హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారి పై ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి పరామర్శించి తక్షణ సహాయంగా రూ. 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు అందజేశారు. గోలి శ్రీనివాస్ రెడ్డి తో పాటు బీఆర్ఎస్ నాయకులు నాగులు నాయక్, మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్, నరసింహ, జంగిలి నిరంజన్, తగుళ్ళ. కొండల్ యాదవ్, గొడుగు యాదయ్య, జంగిలి ఆనంద్, బర్కం గణేష్, చర్కా కొండల్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# కిషోర బాలికలకు రక్త హీనత పై అవగాహన

## జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి

**అందోలు,అక్టోబర్ 17, మన సాక్షి:**



కిషోర బాలికలలో రక్త హీనత ఉన్నట్లయితే పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారిని లలిత కుమారి అన్నారు. పోషణ మాసంలో భాగంగా జోగిపేట ఐసీడీస్ పరిధిలోని ప్రాజెక్టు స్థాయిలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ పోషణ లోపం, అధిక పోషణ వలన కలిగే నష్టాలను, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలలో రక్త హీనత గురించి, పౌష్టికాహారం, జంక్ ఫుడ్ తినడం వలన కలిగే నష్టాల గురించి వివరించారు వీటితో పాటుగా ఎన్ హెచ్ టి సి పోషణ ట్రాకర్ లలో ఆన్ లైన్ లలో రిపోర్ట్ లు , ఎస్ ఏ ఎం , ఏ ఎం పిల్లలను తగ్గించడం, అంగన్వాడీ సెంటర్స్ లలో లబ్ధిదారుల నమోదు పెంచడంపై వివరించారు. ఈ కార్యక్రమం లో ఐసీడీస్ సీడీపీఓ ప్రియాంక, సూపర్ వైజర్లు పోషన్ అభియాన్ సిబ్బంది, హెల్త్ సిబ్బంది, అంగన్వాడీ టీచర్స్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

**జగిత్యాల, అక్టోబర్ 17,మన సాక్షి:**



జగిత్యాల జిల్లా స్థాయిలో నిర్వహించిన స్కూల్స్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలలో ఓల్డ్ హైస్కూల్ ఇద్దరు విద్యార్థులు తమ ప్రతిభ ను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు మండల విద్యాధికారిని చంద్ర కళ తెలిపారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటన లో ఓల్డ్ హైస్కూల్ కు చెందిన విద్యార్థి శివకుమార్ కబడ్డీలో, అక్షిత్ కబడ్డీ లో ఎంపికై రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభ ను ప్రదర్శించనున్నారని ఎం.ఈ.వో పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీకి ఎంపికైన విద్యార్థులను ఎం. ఈ. వో చంద్ర కళ, పి. డి. శ్రీనివాస్, పి. ఆర్. టి. యు. టి. ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఆనందరావు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, శ్రీనివాస్, సురేందర్, మల్లి ఖార్జున్, పద్మ, విద్యాదేవి, సంజీవయ్య, అరుణ, రజని, రాజేష్, చంద్రయ్య లు అభినందించారు.

# ఉచిత వైద్య శిబిరం

**శంకర్‌పల్లి, అక్టోబర్ 17,మన సాక్షి:**




శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్ రోడ్డు లో గల గాయత్రి హాస్పిటల్స్ వారి డా. శ్రీనివాస్ రెడ్డి, డా. అపర్ణల ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపురం వార్డులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీవాసులకు ఉచితంగా షుగర్, బిపి పరీక్షలు చేశారు. అనంతరం వారికి రిపోర్టులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అశోక్ ఉన్నారు.

# సీజె గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ నిరసన

**ఆమనగల్లు,అక్టోబర్ 17,మన సాక్షి:**

ఎంఆర్పిఎస్ ఆమనగల్లు మండల అధ్యక్షులు కావలి శ్రీశైలం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు శుక్రవారము పట్టణ కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట చీఫ్ జస్టిస్ సీజె గవాయి పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేస్తూ తక్షణమే అరెస్టు చేసి తగు చర్యలు తీసుకోని శిక్షలను అమలు చేయాలని ఆమనగల్లు మండల ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేస్తూ మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ ఆమనగల్లు మండల ఉపాధ్యక్షుడు వస్పుల శ్రీరామ్, సోషల్ మీడియా కన్వీనర్ జంతుక విజయ్ కుమార్,మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కంబాలపల్లి అల్లాజి, ఒగ్గు రాజు, ఒగ్గు మల్లేష్,కొమ్ము రామస్వామి, కంబాలపల్లి ప్రవీణ్, ఒగ్గు శ్రీశైలం, ఒగ్గు శ్రీకాంత్,లు పాల్గొన్నారు.



# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్

బీర్కూర్,అక్టోబర్ 17, మన సాక్షి:



జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా సంఘటన్ సృజన్ అభియాన్ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది, జాతీయ మరియూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పరిశుకుల ద్వారా నామినేషన్ పత్రాలు స్వీయకరించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామకం చేయడం కొరకు ఏఐసీసీ ఆల్ ఇండియా కాగ్రెస్ కమిటీకి పంపడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా (డీసీసీ ప్రెసిడెంట్ ) కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నియోజకవర్గ కేంద్రమైనటువంటి బాన్సువాడ పట్టణంలోని స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్ హాలులో ఏఐసీసీ పరిశీలకులు రాజ్య సభ ఎంపి. శ్రీ. రాజ్ పాల్ ఖరోలా ,మరో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ టీపీసీసీ ముఖ్య పరిశీలకులు అశోక్ రెడ్డి వీరిరువురి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఆశావాహుల నామినేషన్ పత్రాలు స్వీకరించడం జరిగింది.

కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్ష పదవికి బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ అహ్మద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి నామినేషన్ పత్రాలను ఏఐసీసీ పరిశీలకులకు సమర్పించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు, బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొనడం జరిగింది.ఈ సందర్భం గా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంలో భాగంగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పార్టీ బలోపేతం కోసం పాటు పడే వ్యక్తిని అధిష్టానం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ పోగు నారాయణ , బిర్కూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, కర్రే నాగరాజు, బీర్కూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పోతుల వెంకటేశం, బీర్కూర్ మండల మహానాడు మాజీ అధ్యక్షులు నల్జేరు మొగులయ్య, నాయకులు గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదల,క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి చేరవచ్చు

జోగిపేట,అక్టోబర్ 17, మన సాక్షిః



విద్యార్థులు విశ్లేషణాత్మకంగా, ఆలోచనాత్మకంగా చదువు కుంటేనే ఉన్నతమైన లక్ష్యాలను సాధించగలరని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సుల్తాన్పూర్‌లోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించిన కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో కలెక్టర్ ప్రధాన అతిథిగా పాల్గొని విద్యార్థులకు ప్రేరణాత్మక సూచనలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సివిల్ సర్వీస్ అనేది కేవలం పరీక్ష మాత్రమే కాదు, అది దేశ సేవకు దారి తీసే అవకాశమన్నారు. విద్యార్థులు ఈ పరీక్షలకు సన్నద్ధం కావడంలో క్రమశిక్షణ, పట్టుదల, సమయపాలన వంటి అంశాలను అలవాటు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులకు యూపీఎస్సీ, సివిల్ సర్వీసుల పరీక్షా విధానం, పేపర్ నమూనా, సబ్జెక్టుల ఎంపిక, సమాధానాల రాయడం వంటి అంశాలపై విపులంగా వివరించారు. సాధారణ అవగాహనతో పాటు సమకాలీన అంశాలపై అవగాహన పెంపు అవసరమని చెప్పారు. విశ్లేషణాత్మక ఆలోచనతో చదివే విద్యార్థి ఎప్పుడూ ప్రశ్నించేవాడిగా, కొత్త దారులు అన్వేషించేవాడిగా ఉండాలన్నారు. విద్యార్థులు కేవలం పరీక్షల కోసం కాకుండా ప్రతి సబ్జెక్టును లోతుగా,విశ్లేషణాత్మకంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ పాండు , జేఎన్టీయూ ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కొనుగోళ్ల ప్రక్రియ మరింత వేగవంతం
### ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ అక్టోబర్ 17,మన సాక్షి:



రైతుల డిమాండ్ మేరకు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు, గద్దపాక, తాడికల్, కేశవపట్నం గ్రామాల్లో ఐకేపీ, సింగిల్ విండోల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యం అమ్మకాల విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోళ్ల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని చెప్పారు. అంతేకాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద కావాల్సిన అన్ని వసతులు కల్పిస్తామన్నారు. తూకాల్లో మోసాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. తేమ పేరిట కోతలు ఉండమన్నారు. రైతులకు నిర్ణీత గడువులోగా డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని, ఈ మేరకు సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన చెప్పారు. రైతులు ధాన్యం విషయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, తేమశాతం తక్కువగా ఉండేటట్టుగా ధాన్యాన్ని ఎండకు బాగా ఆరబోయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, శంకరపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు ఉప్పుగళ్ల మల్లారెడ్డి, గట్టు తిరుపతి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతిరెడ్డి పద్మ, తాడికల్, గద్దపాక,మెట్ పల్లి గ్రామాల సింగిల్ విండో అధ్యక్షులు మధుకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి, సంజీవరెడ్డి, పార్టీ నాయకుల బండారు తిరుపతి,మొలంగూరు సదానందం, కీసర తిరుపతి, శంకర్ రెడ్డి, తాడిచర్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## బీసీల హక్కుల కోసం ఒక్కటిగా బీసీ బంద్



ఆమనగల్లు,అక్టోబర్ 17,మన సాక్షి:

18న జరగబోయే బీసీ బంద్ కు ఆమనగల్లు పట్టణ ప్రజలు సంపూర్ణ మద్దతు ప్రకటించి బంధు కొనసాగించాలని ఆమనగల్లు బీసీ ఐక్యవేదిక కోరుతు బీసీల న్యాయబద్ధమైన 42 శాతం రిజర్వేషన్ల బీసీ బిల్లుకు మద్దతుగా రేపు జరగబోయే బంద్ లో పట్టణ కేంద్రంలోని హోటల్లు పెట్రోల్ బంకులు సినిమా హాలు విద్యాసంస్థలు వర్తక వాణిజ్య సంస్థలు చిరు వ్యాపారుల యజమానులు సహకరించాలని తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో శుక్రవారము ప్రత్యేక సమావేశమై బిసి రాష్ట్ర బంద్ నిర్వహణ తీరుపై చర్చించి పలు తీర్మానాలు చేసుకొని ప్రజలందరూ ఒక్క మనసుతో ఒక స్వరంతో బంద్‌లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ఊర్కొండ,అక్టోబర్ 17,మన సాక్షి:

ఊరుకొండ మండలంలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన చింతకింది రాములు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు. విషయం రాచాలపల్లి మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తలసాని అనిల్ రెడ్డి మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతు తక్షణ సహాయం కింద స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా మృతుని కుమారుడు నరేష్ కు 5వేల రూపాయలను.అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు నరసింహ, నరేష్ యాదవ్, భూపాలు , బాల్ రాజు కృష్ణ, పర్వతాలు పలువురు గ్రామస్తులు పాల్గొని మృతుని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలపడం జరిగింది.

## బిసి బంద్ కు సంపూర్ణ మద్దతు



ఖమ్మం,అక్టోబర్ 17, మన సాక్షి:

బీసీరిజర్వేషన్ల సాధన కోసం నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్ కు తమ మద్దతు ప్రకటిస్తున్నామని యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తెలంగాణ యామ రవికుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నారపు నాగ రామాచారి తెలిపారు . పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు . 9వ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ ద్వారా బీసీ బిల్లును అమలు చేసేంతవరకు మన ఉద్యమాన్ని ఆపదని అన్నారు . దీనికి అందరూ సహకరించాలని అలాగే బీసీ రిజర్వేషన్ 42% పొందే వరకు కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో బంధు అరుణ్ కుమార్ , యువజన సంఘం ప్రచార కార్యదర్శి కాసాని బ్రహ్మం , యువజన సంఘం నాయకులు లగిశెట్టి మహేష్ , విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## చీఫ్ జస్టిస్ గవాయి పై దాడిని ఖండిస్తూ నిరసన

ముదిగొండ, అక్టోబర్ 17,మన సాక్షి:



మండల కేంద్రంలోని స్థానిక ముదిగొండ తాసిల్దార్ కార్యాలయం ముందట సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మీ మే ఆదేశాల మేరకు ఎంఆర్పిఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు బొడ్డు అనిల్ అలాగే ఎంఎస్పి మండల అధ్యక్షులు పడిశాల నాగేశ్వరరావు మాదిగ అధ్యక్షతన నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఇన్చార్జ్ కందికట్ల విజయ్, మాదిగ , విహెచ్పిఎస్ జాతీయ మహిళా అధ్యక్షురాలు భవాని చౌదరి, హాజరైనారు.వారు మాట్లాడుతూ అక్టోబర్ 7న భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గబాయి బెంచ్ మీద లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూస్ విసిరి దాడికి పాల్పడ్డాడు చీఫ్ జస్టిస్ మీద జరిగిన దాడి అనాగరికమైంది. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం, బిఆర్ఎస్ మండల నాయకులు బంక మల్లయ్య ,సిపిఎం నాయకులు కట్టకూరు ఉపేందర్, మట్టెల సతీష్,నాయకులు కళ్యాణ్, భద్రయ్య, ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి మండల ఇన్చార్జి లంజపల్లి భద్రం మాదిగ, విహెచ్పిఎస్ రాంబాబు,నాయకులు రామకృష్ణ, బొడ్డు వెంకటేశ్వర్లు, పంది వీరబాబు, గోపాలరావు, రాంప్రసాద్, ఉపేందర్, నాగ, తదితరులు పాల్గొన్నారు...

## క్రాకర్ వ్యాపారవేత్తలు లైసెన్స్ కలిగి ఉండాలి

మేడ్చల్,అక్టోబర్ 17,మన సాక్షి:



మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో తాత్కాలిక, శాశ్వత క్రాకర్ వ్యాపార లైసెన్స్ కలిగిన వ్యాపారవేత్తలతో రాబోయే దీపావళి పండుగను దృష్టిలో ఉంచుకొని సమన్వయ సమావేశం శుక్రవారం నిర్వహించబడింది.ఈ సమావేశంలో సిఐ సత్యనారాయణ మాట్లాడుతూ భద్రతా ఏర్పాట్లు, స్టాల్స్ లేఅవుట్, భద్రతా నియమావళి అమలు, ఉల్లంఘనల నివారణ,ప్రజల భద్రత వంటి అంశాల పై విస్తృతంగా చర్చించబడింది. అగ్ని మాపక శాఖ, పోలీస్ శాఖ సూచించిన భద్రతా మార్గదర్శకాలను అన్ని వ్యాపారవేత్తలు కచ్చితంగా పాటించాల్సిందిగా ఆదేశించారు. ప్రతి స్టాల్ వద్ద తగిన అగ్ని మాపక పరికరాలు కలిగి ఉండాలి, నిషేధిత క్రాకర్స్ విక్రయించరాదు అని తెలిపారు. లైసెన్స్ నిబంధనలు లేదా భద్రతా మార్గదర్శకాలను ఉల్లంఘించిన పక్షంలో ఎక్స్‌ప్లసివేస్ యాక్ట్, సంబంధిత చట్టాల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ప్రజలు సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకునేందుకు వ్యాపారవేత్తల సహకరించాలని కోరారు.

## దీపావళి సంబరాలు

శంకర్‌పల్లి,అక్టోబర్ 17,మన సాక్షి:




శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హైస్కూల్ లో శుక్రవారం దీపావళి, ఎల్లో కలర్ డే సంబరాలు కరెస్పాండెంట్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. పాఠశాలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు దీపావళి పండుగ ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ పావని, ప్రిన్సిపల్ విజయ్ శేఖర్, ఇన్చార్జ్ అర్చన, ఉన్నారు.

## చట్టాలపై అవగాహన అవసరం: సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్

కరీంనగర్ అక్టోబర్ 17,మన.సాక్షి:




న్యాయ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. వెంకటేష్ అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని డైట్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ కే. వెంకటేష్ మాట్లాడుతూ న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేసి చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మోటార్ వెహికల్, బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో యాక్ట్ ఇలాంటి చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలపై అప్రమత్తతో మెలగాలని సూచించారు. రాజ్యాంగం పట్ల విద్యార్థులు అవగాహన పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపల్ చెరుకు ప్రద్యుమ్న కుమార్, డిఇఓ శ్రీరామ్ మొ%శీ%డయ్య, లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు, ఏ. కిరణ్ కుమార్, డైట్ కాలేజీ ఇబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థిని వైద్య చికిత్స కోసం ఎల్ఓసి అందజేత

ఖమ్మం,అక్టోబర్ 17,మన సాక్షి:



రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక వైద్య చికిత్స నిమిత్తం లక్ష రూపాయల ఎల్ఓసి అందజేశారు. ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని పి. శ్లోక ఐదేళ్లుగా ఎముకలకు వచ్చిన ట్యూమర్ కారణంగా ఇబ్బంది పడుతోందని, ఇప్పటికే ఎడమ చేయి తొలగించగా, వెన్నెముక సర్జరీ కూడా జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఊపిరితిత్తుల్లో కూడా ట్యూమర్ ఏర్పడిందని, తండ్రి కూడా లేకపోవడంతో, చికిత్స కోసం ఆర్థిక సాయం చేయాలంటూ మంత్రివర్యులు తుమ్మల ను శ్లోక కుటుంబ సభ్యులు ఆశ్రయించగా, ప్రభుత్వం ద్వారా ఒక లక్ష రూపాయలకు మంత్రి తుమ్మల ఎల్ఓసి ఇప్పించారు. కృత్రిమ చెయ్యి ఏర్పాటుతో పాటు, పై చదువుల విషయంలో సాయం చేస్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ప్రస్తుతం శ్లోక ఖమ్మంలోని సాహితి ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతోంది.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలలో లోప పోషణ నివారణకు పటిష్ట చర్యలు
### శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ
### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ అక్టోబర్ 17,మన సాక్షి:



పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గంగాధర లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని,ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# భారీ బహిరంగ సభకు సిపిఐ శ్రేణులను సిద్ధం చేయాలి

## 60 రోజుల పాటు వాడవాడలా శతాబ్ది ఉత్సవ ప్రచారం

ఖమ్మం,అక్టోబర్ 17,మన సాక్షి :



సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో డిసెంబర్ 26న జరిగే భారీ బహిరంగ సభకు సంబంధించి పార్టీ క్యాడర్ను సిద్ధం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ కోరారు.

ఖమ్మం నగరంలోని ప్రతి ఇంటికి శతాబ్ది ఉత్సవాల సందేశాన్ని అందించాలన్నారు. సిపిఐ నగర సమితి సమావేశం శుక్రవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో నగర కార్యదర్శి ఎస్కె జానిమియా అధ్యక్షతన జరిగింది. సమావేశంలో దండి సురేష్ మాట్లాడుతూ వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానంలో అనేక పోరాట విజయాలు ఉన్నాయని వాటన్నింటిని నేటి తరానికి తెలియజేయాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మహోత్తర పోరాటాలకు కమ్యూనిస్టు పార్టీ వేదికగా నిలిచిందని నాటి సాయుధ తెలంగాణ రైతాంగ పోరాటం నుంచి నిన్న మొన్నటి తెలంగాణ ఉద్యమం ఆ తర్వాత ప్రజా సమస్యల పరిష్కారం వరకు కమ్యూనిసు పార్టీ ప్రజల పక్షాన – నిలిచిందన్నారు. ఖమ్మం జిల్లాలో గ్రామ గ్రామాన సిపిఐ పోరాట గుర్తులు ఉన్నాయని యావత్ చరిత్రను నేటి తరానికి తెలియజేసే లక్ష్యంతో శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ అగ్రనాయకత్వంతో పాటు 40 దేశాల నుంచి విదేశీ కమ్యూనిస్టు ప్రతినిధులు హాజరయ్యే ఈ సభ ప్రాధాన్యతను ప్రజలకు వివరించాలని సురేష్ కోరారు. ఈ –సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ –సభ్యులు పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, ఏనుగు గాంధీ, జిల్లా సమితి సభ్యులు నూనె శశిధర్, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, బోడా వీరన్న, సైదా, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా పవిత్రోత్సవాలు

హైదరాబాద్ అక్టోబర్ 17,మన సాక్షి:



అంగరంగ వైభవంగా జూబ్లీహిల్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాలు జరుగుతు న్నాయి. ఈ పవిత్రోత్సవాలు చేయడం వలన పరమాత్ముని శాస్త్రోక్తముగా అర్పించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యం కాని పని, అజ్ఞానులమైన, అశక్తులమైన, అల్పజ్ఞులమైన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్య, వార, మాస, పక్ష, నక్షత్ర, సంవత్సరము లందు జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితం ఇవ్వదు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి చేయు అర్చనా దోషములతో పాటు, అన్ని దోషములు నివారింపచేయునది, సర్వాభీష్టములను అంతించునది, యజ్ఞ ఫలమును ప్రసాదించునది, మన ఆత్మ శరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము. పవిత్రోత్సవాల్లో మొదటిరోజు శుక్రవారం ఉదయం యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 6.30 గంటలకు పవిత్రప్రతిష్ఠ నిర్వహించరు. రెండో రోజు శనివారం మధ్యాహ్నం 12 గంటలకు పవిత్ర సమర్పణ చేస్తారు. చివరిరోజు ఆదివారం రాత్రి 7 గంటలకు పూర్ణాహుతి తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి అని టీటీడీ అధికారులు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

# ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలి



అందోలు, అక్టోబరు 17,మన సాక్షి:

పోలీసు స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని జూనియర్ సివిల్ జడ్జి చైర్మన్ మహమ్మద్ అసదుల షరీఫ్ సూచించారు. శుక్రవారం జోగిపేట పోలీసు స్టేషన్ లో మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో లీగల్ అవేర్నెస్ క్యాంప్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మహమ్మద్ అసదుల షరీఫ్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ టు చిల్డ్రన్ పై పోలీస్ సిబ్బందికి తెలపడం వివరించారు. ఫోక్స్ కేసుల విచారణ ఎలా చేస్తున్నారన్న విషయాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో చట్ట ప్రకారం వ్యవహరించాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరసింహులు, లింగమయ్య, జోగిపేట సీఐ,ఎస్ఐలు అనీల్ కుమార్, పాండు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా బీసీలకు అందించాలి

ఆమనగల్లు,అక్టోబర్ 17,మన సాక్షి:



తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం బీసీ సంఘాలు చేపట్టిన బంద్‌కు తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం సంపూర్ణ మద్దతు తెలుపు తున్నట్లు సంఘం నేతలు తెలిపారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీలకు న్యాయ మైన ప్రాతి నిధ్యం లభించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవడమే లక్ష్యంగా బంద్ చేపడుతున్న బీసీ సంఘాలకు సర్పంచుల సంఘం మద్దతు సంపూర్ణంగా ఉంటుందని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధంగా బీసీలకు అందించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంఘాలు రేపు చేపడుతున్న బందు కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల జెఏసి అధ్యక్షుడు యాదయ్య గౌడ్, ఉపాధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ప్రణీల్ చందర్, వివిధ మండలాల అధ్యక్షులు శారద,బీరప్ప, అంజయ్య గౌడ్, రాజేందర్, నాగయ్య,లు ఉన్నారు.

# పోతంగల్ లో గ్రామస్తుల ధర్నా

కోటగిరి అక్టోబర్ 17,మన సాక్షి:



పోతంగల్ మండల కేంద్రంలోని గ్రామస్తులు శుక్రవారం.. పంచాయతీ కార్యదర్శి తీరు నిరసిస్తూ మండల ప్రజలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ... పోతంగల్ మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ లో ఇనుప సామాన్ వస్తువులు వేలం వేయకుండా అమ్మటమేంటని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాత పోతంగల్ రెండవ వార్డులో మరియు డబుల్ బెడ్ రూమ్ లో మోటర్లు కాలిపోయి ఉన్నా కూడా ప్రజల సమస్యలు అసలు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు సమస్యల ప్రజలు ఫోన్ చేసిన లేపడని మండిపడ్డారు. ప్రజల వద్ద డబ్బులు తీసుకొని పని చేస్తున్నాడని ఆరోపించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. పలు కాలనీలలో తాగునీటి సమస్య తలెత్తుతున్న పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎంపీడీవో చందర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సమస్యపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హన్మాండ్లు ( బజరంగ్ ), పబ్బ శేఖర్, సయ్యద్ హైమద్, పాగల నవీన్,వల్లెపు కురుమయ్య, చిన్న సాయిలు, కొట్టల గంగారాం, కన్నం రాము, లక్ష్మణ్, ఓడే నాగయ్య, బాహుబలి, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష ఎన్నికల అభిప్రాయ సేకరణ




మేడ్చల్,అక్టోబర్ 17,మన సాక్షి:

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి( డిస్ట్రిక్ట్ కాంగ్రెస్ కమిటీ) ప్రతినిధుల ఎన్నిక సందర్భంగా మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాలపై మల్కాజిగిరి లోని బాలాజీ ఫంక్షన్ హాల్ కాంగ్రెస్ పార్టీ సమావేశం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజి జిల్లా డీసీసీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ, అబిప్రాయ సేకరణ నిర్వహించారు. 9 డివిజన్ ల నుండి ఓటింగ్ లో ప్రాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అబ్సర్వర్ డాక్టర్ అంజలి నింబల్కర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి స్టేషన్ ఘనపూర్ ఇంచార్జి ఇందిరా, డీసీసీ అద్యక్షుడు హర్ష వర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్, కార్పొరేటర్లు, ప్రేమ్ కుమార్, జితేంద్ర నాథ్, ఎ బ్లాక్ అద్యక్షుడు అశోక్ రెడ్డి, బి బ్లాక్ అద్యక్షుడు వెంకటేష్ యాదవ్, చంద్ర శేఖర్, బీ కె శ్రీనివాస్, గుండా నిరంజన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాంటీ డ్రగ్స్ ఫోరం కన్వీనర్ గా మాజీ సైనికుడు

నాచారం,అక్టోబర్ 17,మన సాక్షి:



నాచారంలో జేఏసీల ఆధ్వర్యంలో మరో కొత్త జేఏసీ ఆవిర్భవించింది. యువత ను మత్తు పదార్థాల నుండి ర క్షించాలని ఉద్దేశంతో యాంటీ డ్రగ్స్ ఫోరం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యాంటీ డ్రగ్స్ ఫోరం జేఏసీ కన్వీనర్‌గా మామిడాల సంతోష్ రెడ్డి ని జేఏసీ నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతోష్ రెడ్డి భారత నేవీలో పనిచేసిన అనుభవం కలిగినవారు. దేశ సేవలో ఆయనకు ఉన్న అనుభవం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు యువతను సరైన దిశలో నడిపించేందుకు దోహదపడతాయని అందరూ అభిప్రాయపడ్డారు. సమాజంలో మాదకద్రవ్యాల వాడకాన్ని నిర్మూలించి, యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే ఈ ఫోరమ్ ప్రధాన లక్ష్యం అని కన్వీనర్ సంతోష్ రెడ్డి తెలిపారు. నాచార పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వ్యతిరేక ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలపై యువతకు అవగాహన కల్పిస్తామని సంతోష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల జేఏసీ కన్వీనర్ కరాటే శ్రీరామ్, ఇంటలిజెర్స్ ఫోరం కన్వీనర్ కనకమెడల రాంబాబు, ఆటో వ్యాన్ జేఏసీల కన్వీనర్ గడ్డం శ్రీనివాస్, భవన నిర్మాణ కార్మిక జేఏసీ కన్వీనర్ బొడ్డు శివ, అద్వై ఎంఆర్పిఎస్ రాష్ట్ర నాయకుడు కొరపాక అంజి, ఎస్ ఎస్ ఎస్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# జాతీయ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌కు ఎన్నికైన కైరా

నాచారం, అక్టోబర్17,మన సాక్షి:



నాచారం దక్కన్ స్ప్రింగ్ స్కూల్ కు చెందిన ఏడవ తరగతి విద్యార్థిని బంగారు కైరా అక్టోబరు 28న అరుణాచల్ ప్రదేశ్ ఈటానగర్ లో జరగబోయే జాతీయ బాక్సింగ్ ఛాంపియన్షిప్ కు తెలంగాణ రాష్ట్రం తరపున ఎన్నికైంది. 69వ ఎస్జీఫ్ రాష్ట్ర ఛాంపియన్ అండర్ 17, 42 కేజీల విభాగంలో కైరా పాల్గొని బంగారు పతకాన్ని సాధించింది. తను ఉత్తమ బాక్సర్ గా కూడా ఆ టోర్నమెంట్ లో అవార్డును అందుకుంది. బంగారు కైరా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ఈ విజయాన్ని పొందిందని తల్లిదండ్రులు ఎంతో ఆనందించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ నవనీతరావు మాట్లాడుతూ ఏ విద్యార్థికైనా ఆటలలో ప్రావీణ్యాన్ని పాఠశాల ఎల్లప్పుడూ గుర్తించి వారికి తగిన సహాయం అందించి వారి విజయానికి తోడ్పడుతుంది అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణ అక్కినేని మాట్లాడుతూ మా పాఠశాల ప్రతి ఒక్కరినీ ఆటల్లో ప్రావీణ్యాన్ని చూపే అవకాశాన్ని ఇస్తుందనీ, ప్రోత్సహిస్తుందనీ అన్నారు. కైరాను పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు అభినందిచారు.

# శ్రీలలితా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకం



మేడ్చల్,అక్టోబర్ 17,మన సాక్షి:

ఆనంద్ బాగ్ లోని శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి శుక్రవారం సందర్భంగా అభిషేకము, అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఆలయ అర్చకులు మణికంఠ శర్మ. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని రాహుకాల దీపారాధన,శ్రీ లలితా సహస్రనామ స్తోత్ర పారాయణం, శ్రీ చక్ర కుంకుమ పూజ నిర్వహించామని ఆలయ ఈఓ శ్రీకాంత్ అన్నారు. ఆలయ చైర్మన్ దాసరి అమర్ మాట్లాడుతూ మాట్లాడుతూ భక్తులకు అధిక సంఖ్యలో అమ్మవారి ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు

ఖమ్మం జిల్లా అక్టోబర్ 17,మన సాక్షి :




ఖమ్మం నగరంలోని రేవతి సెంటర్ నందు గల ప్రముఖ ముల్టీస్పెషలిటీ హాస్పిటల్ "సాయిరాం హాస్పిటల్" కు మరోసారి తన అత్యుత్తమ వైద్య సేవల నాణ్యమైన క్లిష్టతరమైన వైద్యం అందిస్తున్నందుకు గాను... ప్రముఖ మీడియా సంస్థ హైబిజ్ టీవీ హైద్రాబాద్ వారు నిర్వహించిన 5వ ఎడిషన్ హెల్త్కేర్ అవార్డ్స్ – 2025 కార్యక్రమంలో, సాయిరాం హాస్పిటల్ను "బెస్ట్ ఎమర్జింగ్ మల్టీస్పెషల్టీ హాస్పిటల్ ఆఫ్ ది ఇయర్" అవార్డు తో సత్కరించారు. ఈ అవార్డును తెలంగాణ మాజీ మంత్రి టి. హరీశ్ రావు చేతుల మీదుగా సాయిరాం హాస్పిటల్ చైర్పర్సన్ డయాబెట్ స్పెషాలిటీ డా. స్వాతి జంగాల మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రముఖ గోల్డ్ మెడలిస్ట్ డా. సునీల్ కుమార్ జంగాల స్వీకరించారు. ఈ కార్యక్రమం అక్టోబర్ 16, 2025 న హైద్రాబాద్లోని హిసీసీ నవోటెల్ హోటల్లో నిన్న సాయంత్రం 7 గంటలకు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డా. స్వాతి జంగాల, డా. సునీల్ కుమార్ జంగాల మాట్లాడుతూ "గత 15 సంవత్సరాలుగా ఖమ్మం పరిసర జిల్లాల ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఖమ్మం లో అందించదేమే కాకుండా, ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు గాను ఈ అవార్డు మా సాయిరాం హాస్పిటల్కి ఒక గొప్ప గుర్తింపు. ఇది మా వైద్య బృందం కృషి, నిబద్ధత మరియు ప్రజల విశ్వాసానికి ప్రతిఫలం. రాబోయే రోజుల్లో కూడా ఆధునిక వైద్య సాంకేతికతతో మరింత మెరుగైన సేవలను అందించే దిశగా మేము ముందుకు సాగుతాము" అని తెలిపారు". సాయిరాం హాస్పిటల్ ఖమ్మం ప్రజలకు అత్యాధునిక వైద్య సదుపాయాలు, నిపుణుల వైద్య సేవలు మరియు రోగి కేంద్రీకృత సంరక్షణను ఒకే చోట అందిస్తూ, సమగ్ర ఆరోగ్య పరిరక్షణలో విశిష్ట గుర్తింపును పొందింది.

# ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలి



మేడ్చల్,అక్టోబర్ 17,మన సాక్షి:

అల్వాల్ పట్టణ పరిధిలోని కనాజీగూడలో వెలసిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామివారికి శుక్రవారం సువర్ణ పుష్పార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాకులు, డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి. అనంతరం వారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి స్థల సేకరణ జరుగుతుందని, భక్తులు అభివృద్ధి కోసం ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు అనేకమంది పాల్గొన్నారు.

# డ్రా పద్ధతిలో టపాకాయల విక్రయ కేంద్రాల కేటాయింపు

అందోలు, అక్టోబర్ 17, మన సాక్షి:



అందోల్ జోగిపేట పురపాలక సంఘము పరిధిలో దీపావళి పండగ ను పురస్కరించుకొని పట్టణములో టపాకాయలు విక్రాయించు దుకాణములకు డ్రా పద్ధతిలో అనుమతి ఇచ్చినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనల ప్రకారం అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. షాపు యజమానులు నిబంధనలు పాటిస్తూ విక్రయాలు జరుపుకోవాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మునిసిపల్, పోలీసు, ఫైర్ వారి ఫోన్ నెంబర్లను దుకాణ దారులు కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదము సంబవించినపుడు తీవ్రతను తగ్గించుటకు అవసరమైన నీరు మరియు ఇతర అగ్నిమాపక సామాగ్రి కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ వినయ్, ఆర్. ఐ. నారాయణ, ప్రతిమ, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించాలి

**అనంతగిరి అక్టోబర్ 17 మన సాక్షి**




జిల్లా ఎస్పీ నరసింహ అనంతగిరి మండల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసినారు. పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో నమోదవుతున్న నేరాలు, పిర్యాదుల తీరుతెన్నులు, కేసుల స్థితిగతులు, అక్రమ రవాణా నిరోధం, అసాంఘిక చర్యలు నిరోధం, పాత నేరస్తుల కదలికలపై నిఘా, శీటర్స్ పై నిఘా మొదలగు అంశాలను పరిశీలించారు. పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలి, పారదర్శకంగా పని చేయాలి, బాధితులకు సత్వర అందించాలి అని ఆదేశించారు, నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్ ను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని అన్నారు. బ్లూ కొట్ విధులు, పెట్రో కార్ విధులు ప్రధానమైనవి సంఘటన స్థలాన్ని త్వరగా చేరుకుని ప్రాథమికంగా బాధితులకు బరోసా కల్పించాలి సూచించారు. కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపినారు, జట్టుగా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే పోలీసు అనుకున్న విజయాలను సాధించవచ్చు అని ఎస్పీ సూచించారు.

# టపాసుల దుకాణదారులు నిబంధనలు పాటించాలి

**మదనపల్లి, అక్టోబర్ 17, మన సాక్షి:**



కురబలకోట మండలంలోని అంగళ్లు టమాటా మార్కెట్ లో దీపావళి సందర్భంగా ఏర్పాటు చేసిన టపాసుల దుకాణాలను ముందస్తుగా తహశీల్దారు ధనుంజయులు, ఎస్ఐ దిలీప్ కుమార్ శుక్రవారం సంయుక్తంగా పర్యవేక్షించారు. భద్రత, నిబంధనలను ఖచ్చితంగా అనుసరించి దుకాణాలు నిర్వహించాలన్నారు. విద్యుత్ వైరింగ్, అగ్ని భద్రతా ఏర్పాట్లు, నీటి డ్రమ్ములు, వాటర్ ట్యాంకు తదితర వాటిని సమగ్రంగా పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా దుకాణాలు నిర్వహించాలన్నారు. పండగను ఆనందంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. ఆర్ఎఐ శేషాద్రి స్వామి , వీఆర్వో బాదర్ బాషా, తెట్టు ఓ. రెడ్డిశేఖర్, కీలక వీఆర్ఏ శ్రీహరి, సహాయకుడు పృద్వీ తదితరులు పాల్గొన్నారు

# వివాహిత మహిళ మృతి

**అడవిదేవులపల్లి అక్టోబర్ 17 మన సాక్షి:**



వివాహిత మహిళ మృతి చెందిన ఘటన అడవిదేవులపల్లి మండల కేంద్రంలో రాత్రి 10 గంటలకు చోటుచేసుకుంది. ఎస్ఐ శేఖర్ తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు రామావత్ రజిత ఆమెభర్త రమావత్ ఆంజనేయులు ఇరువురు తేజ టాలెంట్ స్కూల్ నడుపుతూ అడవిదేవులపల్లి గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటున్నారు.మృతురాలి భర్త ఆంజనేయులు వేరే మహిళతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడని, కుటుంబ కలహాల కారణంగారమావత్ రజిత వయస్సు 30 గురువారం రాత్రి అడవిదేవులపల్లిలో తను నివాసం ఉంటున్న ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్ కి ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకొని మృతి చెంది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు,ఇద్దరు కుమారులు ఉన్నారని తెలిపారు. ఎస్ఐ శేఖర్ సంఘటన స్థలానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. మృతురాలి భర్త ఆంజనేయులుపై అనుమానం ఉన్నదని కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# కామ్రేడ్ ఓంకార్ రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం



**మిర్యాలగూడ,అక్టోబర్ 17, మన సాక్షి:**

పట్టణంలోని వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 17వ వర్ధంతి సభ ఎంసిపి ఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ అధ్యక్షతన ఎంసిపిఐయు నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వస్కుల మట్టయ్య పోతుగంటి కాశి, ఎంసిపిఐయు వీరపల్లి వెంకటేశ్వర్లు, డి.రవి నాయక్,సిపిఎం బంటు వెంకటేశ్వర్లు, కనకయ్య మాట్లాడుతూ మద్ది కాయల ఓంకార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమ్యూనిస్టు దిగ్గజం పేద ప్రజల నాయకుడు అన్నారు భీమిరెడ్డి నరసింహారెడ్డి,వెంకటేశ్వర్లు,రావి నారాయణరెడ్డి,బద్దం ఎల్లారెడ్డి,ధర్మ బిక్షం, మల్లు స్వరాజ్యంతో కలిసి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా పోరాడిన దిశాలిగా సాయుధ పోరాటంలో వారి తెగింపు మరపురాని ఘటనలు ఎన్నో ఉన్నాయని గుర్తు చేశారు కామ్రేడ్ ఓంకార్ రాజకీయ జీవితం నేటి తరానికి ఆదర్శం అన్నారు.ఈ కార్యక్రమంలో చంద్రకళ,ధీరావత్ మోహన్ నాయక్,మంద మల్లేష్, రామాంజి జ్యోతి,ఎరుపుల రవి, ఇమ్మానియేల్ భరత్,కిరణ్,మధు, శారద,సుకన్య సాలమ్మ,మౌనిక మారయ్య,వీరన్న సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం అక్టోబర్ 17,మన సాక్షి:**



ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నడిగూడెం పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకము ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మొద్దని నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి,సన్న రకాలకు కింటాకు 500 బోనస్ పొందాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో గ్రేడ్ ఎ రకం ధాన్యం కింటాకు 2389 రూపాయలు,సాధారణ రకము ధాన్యం కింటాకు 2369 రూపాయలకు కొనుగోలు చేస్తుందని,తేమ శాతం 17 ఉండాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ కొల్లు రామారావు, ఎస్సై జి అజయ్ కుమార్,ఆర్ఐ లు గోపాలరావు,మల్సూర్,ఏఈఓ పిచ్చయ్య,డైరెక్టర్ బీరవల్లి సుధాకర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి గుండు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు దున్నా శ్రీనివాస్,బాణాల నాగరాజ్, కత్తి విజయ్,శ్రీరాముల శ్రీనివాస్,కాసాని గోపీనాథ్, కుంభజడ నరేష్,సీఈఓ కిరణ్ కుమార్ రెడ్డి,రైతులు పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్.ఎం.డి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్..!

**117 ద్విచక్ర వాహనాలు 07 ఆటోలు స్వాధీనం**

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్ అక్టోబర్ 17, మన సాక్షి:**



కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీ లో శుక్రవారం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 124 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 117 బైకులు, 07ఆటోలు ఉన్నాయి. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి, సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు. అలాగే మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు. చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

అంతేకాకుండా షీ టీం మరియు టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత మరియు నేరాలను అరికట్టేందుకు, నేర పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను వివరించగా, కాలనీ భద్రత కోసం నేను సైతం అంటూ, గ్రామ పెద్దలు 55 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని సీపీ తెలిపారు. స్టేట్ హైవే ను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు, రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడం తో ప్రజలు రోడ్డు నియమాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, సీఐ లు సదన్ కుమార్, బిల్లా కోటేశ్వర్, ప్రదీప్, శ్రీలత, పుల్లయ్య, సరిలాల్, ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్ లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కరీంనగర్ బస్టాండ్ వద్ద ఉద్రిక్తత..!

**బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ నాయకుల ఆందోళన**

**కరీంనగర్ అక్టోబర్ 17,మన.సాక్షి:**



కరీంనగర్ నుండి కొక్కెరకుంట, మోతే, గోలీరామయ్యపల్లి మీదుగా రామడుగు మండలానికి బస్సు సౌకర్యం కల్పించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యడు మేకల ప్రభాకర్ యాదవ్ డిమాండ్ చేశారు. బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన గ్రామస్తులతో కలసి కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి ర్యాలీగా ఆర్టీసీ బస్టాండ్ ఆర్.ఎం కార్యాలయం వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ఆర్.ఎం బయటకు రావాలంటూ నినాదాలు చేస్తూ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించగా పోలీసులకు బీజేపీ నాయకులకు మధ్య తోపులట జరిగింది. దింతో బస్టాండ్ ప్రాంతంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. ఆర్.ఎం అందుబాటులో లేకపోవడంతో కరీంనగర్ డిపో 2 మేనేజర్ శ్రీనివాస్ ఆందోళనకారుల వద్దకు రాగా బీజేపీ శ్రేణులు వినతిపత్రం సమర్పించారు. ఈ సమస్యను ఆర్.ఎం దృష్టికి తీసుకు వెళ్లి సర్వే చేయించి నాలుగు రోజుల్లో బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ కు కూతవేటు దూరంలో ఉన్న కొక్కెరకుంట, మోతే, గోలీరామయ్యపల్లి, రామడుగు మరియు గోపాల్ రావు పేట, పెగడపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. దినసరి కూలీలు, మహిళలు, రైతులు, మోడల్ స్కూల్ విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఆర్.ఎం కు పలుమార్లు వినతిపత్రాలు సమర్పించిన ప్రయోజనం లేదన్నారు. చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే ఎన్నికల సమయంలో బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పి గుడిలో ప్రమాణం చేసిన ఎమ్మెల్యే ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. అదే విదంగా వెంకట్రావుపల్లె నుండి రుద్రారం, రంగసాయిపల్లి మీదుగా కరీంనగర్ వెళ్లే బస్సును రెగ్యులర్ గా నడిపించాలని కోరారు. బిర్మలాపూర్ గ్రామానికి గతంలో నడిపించిన రాత్రి బస్సును పునఃవృతం చేస్తూ దేశారాజ్ పల్లి గ్రామం లోపలికి వచ్చేవిదంగా బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. దింతో పాటు వేదిరా గ్రామంలో ప్రయాణికుల కోసం బస్ స్టాప్ ఏర్పాటు చేయాలనీ కోరారు. లేని పక్షంలో మండలంలో అన్ని గ్రామాలను కలుపుకుని ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోడీ రవీందర్ బీజేపీ కార్యకర్తలు మరియు మండల ప్రజలు పాల్గొన్నారు.



# వీరశైవ లింగాయత్ సమాజ అధ్యక్షునిగా అశోక్

**అందోలు, అక్టోబర్ 17, మన సాక్షి.:**

అందోలు నియోజక వర్గ వీరశై వ లింగాయత్ సమాజ అధ్యక్షునిగా పట్లోళ్ల అశోక్ ను, జోగిపేట లోని పార్వతీశ్వరాలయంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా ఎన్నికైన అశోక్ మాట్లాడుతూ వీర శైవ లింగాయత్ సమాజ అభివృద్ధి కి నా శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. సమావేశం లో సంగారెడ్డి జిల్లా వీరశైవ అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు, కార్యదర్శి కొంక రాజేశ్వర్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పట్లోళ్ల అరుణ, జోగిపేట వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు రవిప్రకాష్ కోశాధికారి గున్నాల రమేష్,పట్లోళ్ల శివ, అరవింద్,శివ సాయి, బాలు, కన్ని, రవి, వీర్సంగప్ప, అనీల్ రాజ్, రాజేందర్, వినోద్ శ్రీనివాస్, చెన్నప్ప జిల్లా నాయకులు సత్యవ్రత్, అంబిలిగే రమేష్ మరియు వివిధ మండలాల వీరశైవ లింగాయత్ నాయకులు పాల్గొన్నారు

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించాలి



**కొల్చారం, అక్టోబర్ 17,మన సాక్షి**

భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలనీ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కోల్చారం మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేశారు.భూ భారతి పెండింగ్ దరఖాస్తులను, భూ రికార్డులను, హాజరు పుస్తకాల్ని పరిశీలించారు. వివిధ భూ సమస్యలతో తహసీల్దార్ కార్యాలానికి వచ్చిన భూ బాధితులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్ లో ఉన్న భూ భారతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. భూ సమస్యలతో వచ్చిన ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండి వారి సమస్యలకు పరిష్కారాన్ని సూచించాలన్నారు. భూ సమస్యల వల్ల ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా అధికారులు వారికి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆశా కార్యకర్త కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**మిర్యాలగూడ,అక్టోబర్ 17, మన సాక్షి:**



గుండెపోటుతో మృతి చెందిన ఆశా కార్యకర్త అరుణ జ్యోతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి కోరారు. అరుణ జ్యోతి మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు కనీస వేతనం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆశ కార్యకర్తల కోసం ప్రభుత్వం ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని పలుమార్లు కోరినప్పటికీ ప్రభుత్వ పట్టించుకోవడం లేదన్నారు. దాని ఫలితంగా చనిపోతున్న ఆశా కార్యకర్తల కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. తక్షణమే ఆశ కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట సిఐటియు నాయకులు బ్రహ్మచారి ఆశా కార్యకర్తలు ఉన్నారు.

# బీసీ బంద్ జయప్రదం చేయాలి

**మిర్యాలగూడ,అక్టోబర్ 17, మన సాక్షి:**



బీసీ రిజర్వేషన్ విషయంలో బిజెపి అవలంబిస్తున్న ద్వంద వైఖరినీ నిరసిస్తూ శనివారం తలపెట్టిన తెలంగాణ బందు ను జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి బావాండ్ల పాండు కోరారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కావాలని అడ్డుకుంటుందని ఆరోపించారు. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి సర్వే చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బీసీ బిల్లు ఆమోదించకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. దాని ఫలితంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో రద్దు అయిందన్నారు. బిసి రిజర్వేషన్ అమలు విషయంలో తెలంగాణలోని బిజెపి ప్రజా ప్రతినిధులు బాధ్యతగా వహించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. లేనిపక్షంలో తమ పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీసీ సంఘాల ఆధ్వర్యంలో తల పట్టిన తెలంగాణ బందుకు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందని అందులో భాగంగా మిర్యాలగూడ పట్టణంలో విద్యా, వ్యాపార, వాణిజ్య, రవాణా రంగాలు మూసి వేసి బందుకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు దేశిరాం నాయక్, వాడపల్లి రమేష్, గోవర్ధనా, పల్లా బిక్షం, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ నిరంకుశ వైఖరిని ఖండించాలి

**మిర్యాలగూడ,అక్టోబర్ 17, మన సాక్షి:**



42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు కోసం సిపిఎం ఆధ్వర్యంలో గవర్నర్ ను కలిసేందుకు సిపిఎం బృందం ముందుగానే అపార్ట్మెంట్ కోరినప్పటికీ అపార్ట్మెంట్ ఇచ్చి చివరి నిమిషంలో రద్దు చేసుకోగా దానిని నిరసిస్తూ రాజభవన్ ముందు ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులను అక్రమ అరెస్ట్ చేయడం పట్ల ఖండిస్తూ శుక్రవారం మధ్యాహ్నం సిపిఎం ఆధ్వర్యంలో మిర్యాలగూడలోనీ అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రిజర్వేషన్ విషయంపై గవర్నర్కు మెమోరండం ఇచ్చేందుకు అపార్ట్మెంట్ కోరగా ఇవ్వకుండా గవర్నర్ నిరంకుశంగా వ్యవహరించారని ఆరోపించారు. శాంతియుతంగా రాజ్ భవన్ వద్ద ఆందోళన చేస్తున్న సిపిఎం నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడం సరైనది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ సమస్యలు చెప్పుకునేందుకు గవర్నర్ అవకాశం ఇవ్వాలని కోరారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్న గవర్నర్ తీరును ప్రజలు ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు అరుణ, ఊర్మిళ, పిల్లుట్ల సైదులు, గాయం వీరారెడ్డి, కోట్ల శ్రీనివాస్ రెడ్డి, గోవింద్ రెడ్డి, సూర్యం, రామకృష్ణ, చౌగాని వెంకన్న, వెంకటయ్య, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.